నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
బుధవారం | నవంబర్ 13, 2024 | www.navatelangana.com

అలీసాగర్‌కు నిజాంసాగర్ నీటి విడుదల

నవతెలంగాణ-నిజాంసాగర్

నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి ప్రధాన కాలువ ద్వారా 600 క్యూసెక్కుల నీటిని అలీ సాగర్‌కు వదులుతున్నట్లు ప్రాజెక్ట్ ఏఈఈ శివ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 17.802 టీఎంసీల నీటికి గాను ప్రస్తుతానికి ప్రాజెక్టులో 17.802 టీఎంసీల నీరు నిలువ ఉంది. ప్రాజెక్టులోకి 240 క్యూసెక్కుల ఇన్ ఫ్లో కొనసాగుతుందని అన్నారు. కాలువ పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాలువలోకి ఎవరి దిగద్దని ఆయన సూచించారు.


ప్రధాన కాలువకు నిజాంసాగర్ నీటి విడుదల


ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ముందస్తుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి

- గ్రూప్-3 అభ్యర్థులకు కలెక్టర్ సూచన

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఆర్మూర్ మార్గంలో అడవిమామిడిపల్లి వద్ద ఆర్.యూ.బీ(రైల్వే అండర్ బ్రిడ్జి) నిర్మాణం పనులు కొనసాగుతున్న దృష్ట్యా, ఈ నెల 17, 18 తేదీలలో గ్రూప్ -3 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నిర్ణీత సమయానికి ముందే తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం ఒక ప్రకటనలో సూచించారు. నెల రోజుల పాటు నిజామాబాద్-ఆర్మూర్ మార్గంలో వాహనాల రాకపోకలను దారిమళ్లించినట్టు గుర్తు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని గ్రూప్-3 పరీక్షల కోసం ఆర్మూర్ వైపు వెళ్లాల్సిన వారు, ఆర్మూర్ నుండి నిజామాబాద్ వైపు వచ్చే అభ్యర్థులు ప్రత్యామ్నాయ మార్గాలలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాల్సి ఉన్నందున నిర్ణీత సమయం కంటే ముందుగానే బయలుదేరాలని కలెక్టర్ సూచించారు.

మందు, విందు, చిందు



బ్యాంకాక్ టూర్‌కు వెళ్లిన పలువురు ఆర్ఎంపీలు, పీఎంపీలు

- స్పాన్సర్‌చేసిన ఓ ప్రయివేటు ఆస్పత్రి యాజమాన్యం
- 30 మందికి సుమారు రూ.15 లక్షలు వెచ్చింపు
- బిల్లుల రూపంలో ప్రజల రక్తం పీలుస్తూ జల్సాలు..?
- ప్రయివేటు ఆస్పత్రుల తనిఖీలే మరిచిన వైద్యశాఖ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రయివేటు ఆస్పత్రి, ఆర్ఎంపీ, పీఎంపీల 'రిఫరల్' బంధం మరోసారి బట్టబయలైంది. క్లినిక్‌కు వచ్చే రోగులను పెద్దాస్పత్రులకు పంపిస్తూ.. బిల్లుల్లో 30 నుంచి 40 శాతం కమీషన్‌ను పలువురు ఆర్ఎంపీ, పీఎంపీలు పొందుతున్న విషయం బహిరంగ రహస్యమే. అయితే తాజాగా నగరంలోని ఓ ప్రయివేటు ఆస్పత్రి యాజమాన్యం.. తన పరిధిలో ఉన్న వారిల్లో సుమారు 30 మంది పీఎంపీ, ఆర్ఎంపీలను బ్యాంకాక్ టూర్‌కు ఈ నెల 10వ తేదీనా పంపినట్టు సమాచారం. పలువురు ఆర్ఎంపి, పీఎంపీల రిఫరల్‌తోనే సదరు ఆస్పత్రి కొనసాగుతుండగా.. వారిని మరింత ప్రసన్నం చేసుకునేందుకు మూడు రోజుల టూర్‌కు పంపినట్టు వినికిడి. ఇందుకోసం ఏకంగా రూ.15 లక్షల వరకు వెచ్చించినట్టు భోగట్ట. బిల్లుల రూపంలో ప్రజల రక్తం పీలుస్తూ వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తుండటం పట్ల రోగుల బంధువులు మండిపడుతున్నారు. అకారణంగా టెస్టులు రాస్తూ, అవసరం లేకున్నా అడ్మిట్ చేసుకుంటూ రోగుల నుంచి అందినకాడికి దండుకుంటూ వైద్య వృత్తికే పలువురు కళంకం తీసుకువస్తున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి మేనేజ్‌మెంట్ సుమారు 30 మంది ఆర్ఎంపి, పిఎంపీలను ఈనెల 10న బ్యాంకాక్ ట్రిప్‌కు తరలించింది. ఈ ట్రిప్పులో మూడు రోజుల పాటు వారికి సకల సౌకర్యాలు ఏర్పాటు చేసినట్టు సమాచారం. నందిపేట్ మండలం నుండి 10 మంది, డిచ్‌పల్లి, ధర్పల్లి మండలాల నుంచి 10 మంది, ఇతర ప్రాంతాల నుంచి మరో 10 మందిని పూర్తిగా 30 మందిని నిజామాబాద్ నుండి హైదరాబాద్ వరకు అక్కడి ఎయిర్‌పోర్టు నుంచి బ్యాంకాక్ పంపింది. 11,12,13 తేదీల్లో మూడు రాత్రులు, మూడు పగళ్లు అక్కడే సకల సౌకర్యాలు కల్పించింది. మందు, విందు, చిందు అనేవి అన్ని ప్రైవేట్ ఆసుపత్రి మేనేజ్మెంట్ చూసుకుంటుంది.

సదరు ఆస్పత్రిలో ఆన్‌కాల్ వైద్యులే

టూర్‌కు తరలించిన సదరు ఆస్పత్రిలో రెగ్యూలర్ వైద్యులు లేకపోవడం గమనార్హం. సదరు ఆస్పత్రిలో అందరూ అందరూ ఆన్ కాల్ డాక్టర్లు మాత్రమే. అంతేకాదండోయ్... ఈ ఆస్పత్రిలో గతంలో గైనకాలజీ విభాగము లేకపోయినా ఆపరేషన్లు చేయడం గమనార్హం. అందుకు గతంలో ఉన్న కలెక్టర్ ఆసుపత్రికి నోటీసులు సైతం ఇచ్చారు. అయినా సదరు యాజమాన్యం పట్టింపులు లేకుండా వ్యవహరిస్తుండటం గమనార్హం.



బిల్లుల రూపంలో ప్రజల రక్తం పీలుస్తూ..

ఆస్పత్రిలో అడ్మిట్ అయ్యే రోగికి వేసే బిల్లులో కమీషనల రూపంలో 40 శాతం నుంచి 50 శాతం చెల్లించాల్సి వస్తుంది. ఆ కమీషన్‌లను నిలువరిస్తే రోగికి ఎంతో డబ్బు ఆదా అయ్యే అవకాశం ఉంది. కానీ వారి ఆస్పత్రులకు రోగులను రప్పించేందుకు పీఆర్‌వోలను ఏర్పాటు చేసుకొని వీరి ద్వారా గ్రామాల్లో ఉన్న పలువురు ఆర్ఎంపీ, పీంఎపీలను కలుస్తూ.. వారి ఆస్పత్రులకు రిఫరల్ చేయించుకుంటున్నారు. రోగి ఆర్థిక పరిస్థితి తెలిసిన వారు.. ఆస్పత్రి యాజమాన్యానికి ముందస్తు సమాచారం ఇస్తూ అధిక మొత్తంలో బిల్లులు వేయిస్తూ.. వాటిల్లో నుంచి 30 నుంచి 40 శాతం కమీషన్ పొందుతున్నట్టు సమాచారం. దీనికి తోడు అదనంగా టూర్‌లకు పంపిస్తూ వారి ప్రసన్నం చేసుకుంటూ వారికి వెచ్చించే డబ్బులను సైతం రోగుల నుంచి వసూలు చేస్తుండటం గమనార్హం.

ప్రయివేటు ఆస్పత్రుల తనిఖీలే మరిచిన వైద్యశాఖ

జిల్లాలో ఉన్న ప్రయివేటు ఆస్పత్రుల తీరు పట్ల అనేక ఆరోపణలు వ్యక్తమవుతున్నా.. వైద్యశాఖ మాత్రం పట్టించుకోవడం లేదు. ఆకస్మిక తనిఖీలు చేస్తూ రోగులకు అందుతున్న వైద్యం, వారికి వేస్తున్న బిల్లులు పరిశీలిస్తే వారి దోపిడీ వెలుగుజూసే అవకాశం ఉంది. కానీ రాజకీయ నాయకుల అండతో ఆస్పత్రులు రెచ్చిపోతుండగా.. అధికారులు సైతం చూసీచూడనట్టుగా వ్యవహరిస్తుండటం గమనార్హం. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని, పీఎంపీ, ఆర్ఎంపీల బ్యాంకాక్ టూర్‌పై సైతం విచారణ చేపట్టి వారిపై చర్యలు తీసుకోవాలని, వారిని పంపిన సదరు ఆస్పత్రిపై సైతం చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.



17న వామపక్ష పార్టీల జిల్లా సదస్సు

- జయప్రదం చేయండి : నాయకుల పిలుపు


మాట్లాడుతున్న వామపక్ష పార్టీ నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

మతోన్మాదం, విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఈనెల 17న జరిగే సదస్సును జయప్రదం చేయాలని వామపక్ష పార్టీల ఐక్యకార్యాచరణ కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. నగరంలోని కోటగల్లిలో గల ఎన్ఆర్ భవన్‌లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాప్రంథా) జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.రమేష్ బాబు, సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఏ.పాపయ్య, ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం గత పదేళ్లుగా మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందన్నారు. ఓట్లు, సీట్ల కోసం మతం పేరుతో ప్రజలను రెచ్చగొట్టి, వారి మధ్య విద్వేషాలు రగులుస్తుందన్నారు. ప్రజల దృష్టి మరల్చి అనేక ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అమ్మేస్తున్నదన్నారు. ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా, ఉన్న ఉద్యోగాలను ఊడ గొడుతుందన్నారు. విద్యా, వైద్య రంగాల పట్ల తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తుందన్నారు. కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చిందన్నారు. దేవుళ్ళు, పండుగలను కూడా విద్వేషాలకు కేంద్రాలుగా మార్చిందని విమర్శించారు. ఈ నేపథ్యంలోనే మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా, నాణ్యమైన జీవన ప్రమాణాల కోసం పోరాడేలా ప్రజలను చైతన్యం చేయాలని వామపక్ష పార్టీలు భావించాయన్నారు. అందులో భాగంగానే ఈనెల 17న నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, లౌకికవాదులు ఈ సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రెస్‌మీట్‌లో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ నాయకులు ఎం.నరేందర్, ఎం.వెంకన్న, ఎం.సుధాకర్, సీపీఎం నాయకులు రాములు, పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే.గణేష్, ఐ.ఎఫ్.టి.యు నాయకులు సాయన్న తదితరులు పాల్గొన్నారు.


ధాన్యం కొనుగోలు పరిశీలించి సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్

ధాన్యం తూకం వేగవంతం చేయండి

- సిబ్బందికి కలెక్టర్ రాజీవ్‌గాంధీ సూచన
- కొనుగోలు కేంద్రాలకు తక్కువ మొత్తంలో ధాన్యం వస్తున్నట్టు నిర్వహకుల వెల్లడి

నవతెలంగాణ-రెంజల్

కొనుగోలు కేంద్రాల్లో సమస్యలు పరిష్కరించి తూకం వేగవంతం చేయాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు సిబ్బందికి సూచించారు. సోమవారం రెంజల్ మండల కేంద్రంలోని ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ కేంద్రానికి రైతులు తరలించిన ధాన్యం నాణ్యతను ఆయన పరిశీలించారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యం 17 శాతం తేమ కలిగి ఉండేలా చూడాలన్నారు. ఇప్పటివరకు ఎంత ధాన్యం సేకరించారని, ఇంకా ఎంత ధాన్యం సేకరించే అవకాశం ఉందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ ఏడాది ముందుగా కోతలు రావడంతో రైతులు పచ్చిధాన్యాన్ని దళారులకు విక్రయించినట్టు అధికారులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. గత సీజన్ కంటే తక్కువ పరిమాణంలోని రైతులు ధాన్యం విక్రయించడానికి ముందుకు వచ్చారని ఆలస్యంగా పంట చేతికి వచ్చిన రైతులు మాత్రమే కొనుగోలు కేంద్రాలను ఆశ్రయిస్తున్నారని వారన్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలన్నారు. సేకరించిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ఆయన వెంట డీఆర్‌డీఏ పీడీ సాయిగౌడ్, తహసీల్దార్ శ్రవణ్ కుమార్, ఎంపీడీవో హెచ్. శ్రీనివాస్, డీపీఎం సాయిలు, ఎంపీఓ రఫీ అహ్మద్, ఏపీఎం చిన్నయ్య, సీసీ భాస్కర్, కంప్యూటర్ ఆపరేటర్ తస్లీమా, ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పాల్గొన్నారు.

సర్వే పరిశీలన

సమగ్ర కుటుంబ సర్వే లో ఏ ఒక్క ఇంటిని మినాయించకుండా పక్కాగా సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నిర్వాహకులకు ఆదేశించారు. మంగళవారం రెంజల్ మండలం అంబేద్కర్ నగర్ గ్రామంలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే ను ఆయన సందర్శించారు. ప్రతి ఎన్యూమరేటర్ సగటున 15 ఇండ్లను సర్వే చేయాలని సూచించారు. సర్వే వివరాలను క్షుణ్ణంగా పర్యవేక్షణ చేయాలని సూపర్వైజర్ లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రవణ్ కుమార్, ఎంపీడీవో హెచ్ శ్రీనివాస్, ఎంపీఓ రఫీ హైమద్, ఆర్ఐ రవికుమార్, గ్రామ కార్యదర్శి సునీల్ యాదవ్ పాల్గొన్నారు.

చదువంటే మార్కులే కాదు.. నైపుణ్యం

- పిల్లల ఆసక్తులను ప్రోత్సహించాలి
- ఎమ్మెల్సీ ప్రొ. కోదండరామ్
- బాల్యంలోనే సమాజంపై మంచి దృక్పథం ఏర్పరుచుకొని మూఢనమ్మకాలను విశ్వసించొద్దని విద్యార్థులకు సూచన
- అట్టహాసంగా ప్రారంభమైన బాలోత్సవం

నవతెలంగాణ-మోపాల్

చదువుకోవడం అంటే మార్కులే ప్రమాణికం కాదని, అది ఒక నైపుణ్యమని, రెండు కండ్లతో మనిషి ప్రపంచాన్ని చూడాలంటే చదువు ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. విద్యార్థులు బాల్యంలోనే సమాజంపై మంచి దృక్పథం ఏర్పరచుకోవాలని మూఢనమ్మకాలను విశ్వసించవద్దని సూచించారు. జనవిజ్ఞాన వేదిక, ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్, మల్లు స్వరాజ్యం ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా మోపాల్‌లోని ప్రెసిడెంట్ స్కూల్‌లో మంగళవారం 'బాలోత్సవం.. చదువుల పండుగ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రొ.కోదండరామ్ జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడారు.

బాలోత్సవం కార్యక్రమం వల్ల విద్యార్థులకు సమాజ మార్పునకు వివిధ రుగ్మతలను ప్రాలదోయడానికి, మంచి నడవడిక నైపుణ్యాలు పెంపొందించుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. చదువుతోపాటు క్రీడారంగం, సంస్కృతిక రంగంపై ఆసక్తి కనబరచాలని చెప్పారు. విద్యార్థి దశలో పిల్లలకు దేనిపైన ఆసక్తి ఉంటే దాన్ని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గుర్తించి వాటి పైన ప్రోత్సహించాలని సూచించారు. అలాగే బాలోత్సవం కార్యక్రమాన్ని ఈ జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కూడా ఏర్పాటు చేస్తే అక్కడ విద్యార్థులు తమ నైపుణ్యం ప్రదర్శించుకునేందుకు వేదిక లభించే అవకాశం ఉందని అన్నారు. విద్యార్థి దశలోనే అన్ని నైపుణ్యాలు నేర్చుకోవచ్చుని ఇది చక్కటి కార్యక్రమం అని ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్, జన విజ్ఞాన వేదిక, మల్లు స్వరాజ్యం ట్రస్ట్ నిర్వహకులతో పాటు ప్రెసిడెంట్ పాఠశాల యాజమాన్యానికి ప్రత్యేకంగా అభినందించారు.



ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం కూడా విద్యారంగంలో అనేక మార్పులు తీసుకొస్తుందని దానికి ఉదాహరణంగా విద్యా కమిషన్ కూడా ఏర్పాటు చేస్తుందని విద్య అనేది ఒక ప్రాథమిక హక్కు అని దాన్ని కచ్చితంగా వినియోగించుకోవాలని చెప్పారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి అనేక విద్యార్థులకు నైపుణ్య రంగంలో శిక్షణ ఇస్తుందని అలాగే స్పోర్ట్స్ పైన కూడా ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తుందని తెలిపారు. చదువంటే కేవలం మార్కులే కాదని చదవడం ఒక నైపుణ్యమని రెండు కండ్లతో మనిషి ప్రపంచాన్ని చూడాలంటే చదువు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. బాల్యంలోనే సమాజం పైన మంచి దృక్పథం ఏర్పరచుకోవాలని మూఢనమ్మకాలను విశ్వసించవద్దని ఆయన తెలిపారు. అలాగే విద్యార్థులు చేసిన నృత్యం పాడిన పాటలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి.

ఇన్‌చార్జి పోలీస్ కమిషనర్ సింధు శర్మ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బాలోత్సవం లాంటి ప్రోగ్రామ్ ఏర్పాటు చేసినందుకు నర్ర రామారావు, రామ్మోహన్ రావు, జేసీ నెహ్రూను ప్రత్యేకంగా అభినందించారు. ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్‌ను దూరం చేస్తూ పర్యావరణాన్ని కాపాడుకోవాలని మొక్కల నాటాలని పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్క పిల్లలు ఏర్పాటు చేసిన స్టాల్స్, వారు వ్యక్తం చేసిన భావజాలాన్ని, వారి నైపుణ్యాన్ని చూసి సంతోషపడ్డారు. అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను వచ్చిన సందర్శకులకు ఎంతగానో మంత్రముగ్ధుల్ని చేసింది. ఇంత చిన్న వయసులోనే వారి ఇన్నోవేటివ్ నైపుణ్యాన్ని గుర్తించి నందుకు సంబంధించిన పాఠశాల ఉపాధ్యాయులకు వారు ధన్యవాదాలు తెలిపారు.

అక్కడ ఎస్సే రైటింగ్, బ్లడ్ గ్రూపింగ్ టెస్ట్, సైన్స్ ఫెయిర్ , సిపిఆర్ సిస్టం, దానితోపాటు వ్యాసరచన పోటీలు, చిత్రలేఖనం చక్కటి దస్తూరి, క్విజ్ పోటీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో అశోక్, కమిటీ ప్రతినిధులు నర్రా రామారావు, జయసీ నెహ్రు, రవీంద్రనాథ్ సూరి, కోయేడి నరసింహులు, పవన్ కుమార్, అద్దంకి హుస్సేన్, మదనమోహన్ తదితరులు పాల్గొన్నారు.


బాలోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ ప్రొ.కోదండరాం



వవిద్యార్థుల ప్రదర్శనలు పరిశీలిస్తున్న ప్రొ.కోదండరామ్.. విద్యార్థులతో ఇన్‌చార్జి సీపీ సింధుశర్మ


ఫొటో ఎగ్జిబిషన్ పరిశీలిస్తూ..




విద్యార్థుల ప్రదర్శనలను ప్రారంభిస్తున్న డీఈవో.. విద్యార్థి సోలార్ పవర్ ప్రదర్శన

దాడుల సంస్కృతిని ఖండిస్తున్నాం

- నల్లబ్యాడ్జీలు ధరించిన ఉద్యోగుల నిరసన

నవతెలంగాణ-మద్నూర్/గాంధారి

వికారాబాద్ జిల్లాలో జిల్లా అధికారులపై జరిగిన దాడిని ఖండిస్తూ ఈ దాడుల సంస్కృతి సరైంది కాదని మండల తహసీల్దార్ ఎండి ముజీబ్ అన్నారు. మంగళవారం మండల తహసీల్దార్ కార్యాలయం ముందు బ్లాక్ రిబ్బన్ ధరించి సిబ్బందితో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. నిరసనలు శాంతియుతంగా చేయాలని, దాడుల వల్ల కేసులై జీవితాలు నాశనం చేసుకోవడం కన్న ప్రజలు చెప్పదలచుకున్నది ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉన్న అధికారులకు చెప్పాలని తెలిపారు. ఇలాంటి సందర్భాల్లో రాష్ట్ర ప్రభుత్వం సిబ్బందికి రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలు ధరించి..

గాంధారి : మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. వికారాబాద్ జిల్లాలో రెవిన్యూ అధికారుల మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ నల్ల బ్యాడ్జిలు ధరించి తహసీల్దార్ ఆఫీస్‌లో విధులకు హాజరయ్యారు. కార్యక్రమంలో తహశీల్దార్ సతీష్‌రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ రవీందర్, ఆర్ఐ ప్రతాప్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


మద్నూర్‌లో నల్లబ్యాడ్జీలతో రెవెన్యూ ఉద్యోగుల నిరసన

మార్క్‌ఫెడ్ చైర్మన్‌కు సన్మానం

నవతెలంగాణ-ఆర్మూర్

మేడ్చల్ లోని శుభం ప్రెస్టేజ్ హెూటల్లో తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాల రాష్ట్రస్థాయి సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి హాజరుకాగా ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా వారు రైతు సేవ కేంద్రాల బాధ్యత , విధి నిర్వహణను వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్రోస్ రైతు సేవ కేంద్రాల సంస్థ చైర్మన్ కాసుల బాలరాజు , ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం రాష్ట్ర అధ్యక్షులు బి వెంకట్ రెడ్డి , రాష్ట్ర సేవ కేంద్రాల యొక్క నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
2
బుధవారం | నవంబర్ 13, 2024 | www.navatelangana.com

ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశం

14న ఉద్యోగ మేళా

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాలోని నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కోసం ఈ నెల 14న ఉద్యోగ మేళ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి బి. పి మధుసూదన్ రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉద్యోగ మేళాకు కే.యల్ గ్రూప్, బండడ్ గ్రూప్ వారు పాల్గొంటున్నారని, అందులో ఉద్యోగాలు వేర్ హౌస్ అసోసియేట్స్, సెక్యూరిటీ సూపర్ వైజర్, సెక్యూర్టీ గార్డ్, ప్యాకెర్స్, టెక్నీషియన్, రిగర్స్, స్పినర్స్, అసిస్టెంట్ స్పినర్స్ ఉద్యోగాలు కలవని పేర్కొన్నారు. అందుకు అర్హతలు ఐటిఐ, డిప్లమా, బిటెక్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, మెకానికల్, పదవ తరగతి, ఇంటర్ పాసైనా వారు అర్హులని తెలిపారు. వారికి 18నుండి 26 సంవత్సరాల లోపు ఉండాలని, హైదరాబాద్, నిజామాబాద్ ప్రాంతంలో ఆసక్తిగల అభ్యర్థులు జిల్లా ఉపాధి కార్యాలయం, శివాజీ నగర్, నిజామాబాద్‌లో ఈనెల 14 న ఉద్యోగ మేళలో పేర్కొన్నారు. వివరాలకు 9581768413, 9948748428, 6305743423, 77022 59070 లను సంప్రదించాలని తెలిపారు.

జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఆదర్శ పాఠశాల విద్యార్థి

- విద్యార్థినిని అభినందించిన ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

నవతెలంగాణ-బాల్కొండ



ఖమ్మం జిల్లాలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి అండర్ -7 ఖో ఖో పోటీలలో నిజామాబాద్ ప్రథమ బహుమతి గెలిచింది. ఖో ఖో పోటీలలో పాల్గొన్న ఆదర్శ పాఠశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని బి.అపర్ణ డిసెంబర్ 5,6,7,8 తేదీలలో ఉత్తర ప్రదేశ్ అయోధ్యలో జరిగే జాతీయస్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొంటుందని ప్రిన్సిపల్ శ్రీనివాస్ ప్రసాద్, పిడి ముత్తన్న మంగళవారం తెలిపారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని అపర్ణను బాల్కొండ ఎంఎల్ఏ వేముల ప్రశాంత్ రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుకుమార్, శ్రీనివాస్, ధాత్రద్రి, విజయలక్ష్మి, విగ్నేష్, భీరాజ్ గణేష్ పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థులు క్రీడా, సాంస్కృతిక రంగంలో ప్రతిభ కనబరుస్తున్నారు

- సాంఘిక గురుకుల సంక్షేమ కార్యదర్శి అలుగు వర్షిని
- జోనల్ స్థాయి అథ్లెటిక్ పోటీలకు హాజరు



వాలీబాల్ ఆడుతున్న సాంఘీక సంక్షేమ గురుకుల కార్యదర్శి వర్షిని

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని కంజరలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జరుగుతున్న జోనల్ స్థాయి అథ్లెటిక్ పోటీలకు రెండవ రోజు ముఖ్యఅతిథిగా ఐఏఎస్ అధికారి, సాంఘిక సంక్షేమ గురుకుల కార్యదర్శి వర్షిని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చాలామంది విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ క్రీడ పోటీల్లో తమ ప్రతిభను కొనసాగిస్తున్నారని తెలిపారు. గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు చదువుతోపాటు క్రీడారంగం, సాంస్కృతిక రంగంలోనూ వారి నైపుణ్యాన్ని వెలికితీస్తున్నామని అన్నారు. మిగతా పాఠశాలకు ధీటుగా ప్రతిభను చూపిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక గురుకుల పాఠశాలకు పెద్దపీట వేస్తుందని, డిసెంబర్‌లో హైదరాబాద్‌లో జాతీయస్థాయి పోటీలు జరుగుతాయని చెప్పారు. అలాగే వారి ఆరోగ్యం విషయంలోనూ వారి డైట్ విషయంలోనూ చాలా జాగ్రత్త వహిస్తున్నామని తెలిపారు. తమ సిబ్బంది కూడా వారిని తన సొంత బిడ్డల్లా చూసుకుంటున్నారని ఆమె అన్నారు. కొద్దిసేపు పిల్లలతో కలిసి వాలిబాల్ ఆడారు. పిల్లలతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ విజయ లలిత, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ సునీత తదితరులు పాల్గొన్నారు.

సర్వే పరిశీలన

నవతెలంగాణ-భీంగల్ రూరల్



సర్వేపత్రాలు పరిశీలిస్తున్న ఎంపీడీవో

కుటుంబ కుల గణన సర్వేలో భాగంగా మండలంలోని ముచ్కూర్, బెజ్జోరా గ్రామపంచాయతీ కార్యాల యంలో గ్రామ సెక్రెటరీ సతీష్, ఎన్యుమరేటర్లకు స్పెషల్ ఆఫీసర్ పప్పుల రవీందర్, విక్రమ్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఎంపీడీవో హాజరయ్యారు అనంతరం సర్వే చేసిన పత్రాలను తనిఖీ చేసి సలహాలు, సూచనలను ఇచ్చారు.

పుస్తకాలు అందుబాటులో ఉంచాలి

గిరిజన శక్తి వర్శిటీ అధ్యక్షుడు శ్రీను నాయక్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ లోని గ్రంథాలయంలో సరిపడ పుస్తకాలు అందుబాటులో లేకపోవడంతో అభ్యర్థులు ఇబ్బందులు పడుతున్నారని గిరిజన శక్తి వర్శిటీ అధ్యక్షుడు శ్రీను నాయక్ పేర్కొన్నారు. గ్రంథాలయ సందర్శనలో భాగంగా వచ్చిన తెలంగాణ యూనివర్సిటీ గ్రంథాలయ ఇన్చార్జి ప్రొఫెసర్ లావణ్యకు వినతి పత్రాన్ని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో నెలకొన్న సమస్యల్ని వివరించారు. అప్డేట్ వర్షన్ పుస్తకాల వివరాలను తెలుసుకుంటూ.. పోటీ పరీక్షలకు తగ్గట్లుగా అందుబాటులో ఉంచాలని కోరారు. గ్రంథాలయంలో సీసీ కెమెరాలతో పాటు, విద్యుత్ సమస్యలను, స్టడి ప్యాడ్స్, ఇతరత్రా వసతులను కల్పించాలని కోరారు. తక్షణమే సమస్యలను వీసి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

18లోపు పదవ తరగతి పరీక్ష ఫీజు చెల్లించాలి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షలు మార్చి 2025 నకు సంబంధించి పరీక్ష రుసుం చెల్లించుటకు (పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, యాజమాన్యాలు) తమ రుసుం ఆన్లైన్ ఇన్టిగ్రేషన్ ఏకీకరణ సైబర్ ట్రెజరి ద్వారా మాత్రమే చెల్లించాలని డీఈఓ అశోక్ మంగళవారం ఒక ప్రకటన తెలిపారు. అపరాధ రుసుం లేకుండా ఈనెల 18 వరకు చివరి తేది అని, 50 రూపాయల అపరాధ రుసుంతో డిసెంబర్ 02 వరకు అవకాశం ఉందని పేర్కొన్నారు. 200 రూపాయల అపరాధ రుసుంతో డిసెంబర్ 12 వరకు, 500 రూపాయల అపరాధ రుసుముతో డిసెంబర్ 21 వరకు అవకాశం ఇచ్చినట్టు తెలిపారు. సందేహాలు ఉంటే జిల్లా విద్యాశాఖాధికారి, కార్యాలయం నిజామాబాద్ నందు గాని http//bse.telangana.gov.inను సంప్రదించాలని పేర్కొన్నారు.

'సీఎస్ఓ రాకేశ్‌ను సస్పెండ్ చేయాలి'

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఏబీవీపీ నాయకులపై దాడి చేసిన సీఎస్ఓ రాకేశ్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఏబీవీపీ నాయకుడు సాయిప్రసాద్ ను మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రిపుల్ ఐటీ విద్యార్థిని ఆత్మహత్యపై సమగ్ర విచారణ జరిపించాలని ధర్నా చేస్తే ఏబీవీపీ నాయకులపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. సీఎస్‌వో ఆగడాలు రోజురోజుకు మితిమీరిపోయాయన్నారు. ఆత్మహత్యలపై న్యాయ విచారణ జరిపించాలని, కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

వ్యక్తి మృతి కేసులో ఒకరికి జైలు శిక్ష

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఐదవ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు ఆటోలు ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందడానికి కారణమైన డ్రైవర్ కు జైలు శిక్ష పడిందని 5వ టౌన్ ఎస్సై గంగాధర్ తెలిపారు. 2017లో నగరంలోని ఇంద్రాపూర్ వద్ద రెండు ఆటోలు ఢీకొన్నాయి. ఈ ఘటనలో వ్యక్తి మృతి చెందగా మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులపై కేసు నమోదు చేశారు. మంగళవారం విచారించిన న్యాయస్థానం ఆటో డ్రైవర్ సర్దార్ అహ్మద్‌కు ఏడాది జైలుశిక్ష, రూ.వెయ్యి జరిమానా, ఆటో యజమాని మహమ్మద్ గౌసుద్దీన్‌కు రూ.500 జరిమానా విధించిందని ఏపీపీవో భూసారపు రాజేశ్ గౌడ్ విచారించారు.

ప్రజా సమస్యల పరిష్కారంపై

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యాన్ని వీడాలి

- సిపిఐ(ఎం) జిల్లా కమిటీ డిమాండ్

నవతెలంగాణ-కంఠేశ్వర్



మాట్లాడుతున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు

ప్రజా సమస్యల పరిష్కారంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యాన్ని వీడాలని సిపీఐ(ఎం) జిల్లా కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు జరపటంలో పూర్తిగా వైఫల్యం చెందుతున్నాని ఈనినరు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి అవకాశాలను కల్పించడంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో ఏమాత్రం చిత్తశుద్ధిగా ప్రయత్నం చేయకపోవడంతో పేదరికం మరింత పెరుగుతుందని అన్నారు. వీటికి తోడు నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరుగుతున్నప్పటికీ ధరలను అదుపు చేయటంలో ప్రభుత్వం చిత్తశుద్ధిగా ప్రయత్నించకుండా పెట్టుబడిదారులకు కార్పొరేట్ కంపెనీలకు లాభాలను చేకూర్చే పద్ధతుల్లో ఆలోచించటం మూలంగా ప్రజా సమస్యలు పెరుగుతున్నాయని ఆయన విమర్శించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు ఆరు గ్యారెంటీలను అమలు జరపటంలో వైఫల్యం చెందిందని, ప్రధానంగా రైతులకు ఇచ్చిన రైతు భరోసాను అమలు జరపటం లేదని అన్నారు. రైతు రుణమాఫీ అందరికీ ఇంకా జరగలేదని, మహిళలకు 2500 రూపాయల హామీ మాటే లేదని, పింఛన్ 4000 రూపాయలకు పెంచుతామన్న హామీ ఊసెత్తడం లేదని నిరుద్యోగ భృతి కానీ జాబ్ క్యాలెండర్ అమలు కానీ అమలు జరపకుండా నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని దుయ్యబట్టారు. వీటికి తోడు కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయటం లేదని ఆయన అన్నారు. వీటిని ప్రశ్నించిన వారిపైన కేంద్ర ప్రభుత్వం జాతి విద్రోహులుగా చిత్రీకరించి మతవైశ్యమ్యాల ద్వారా ప్రజల సమస్యలను పక్కదోవ పట్టిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమ తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి ఇతర పార్టీలపైన నెపాలు మోపుతున్నారని తెలిపారు. ఈ విధానాలు విడనాడకపోతే ప్రజలు ఉద్యమాల్లోకి వచ్చి తమ పోరాటాన్ని కొనసాగించాల్సి వస్తుందని, అందుకు ఈ ప్రభుత్వాలే బాధ్యత వహించే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, నూర్జహాన్, శంకర్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు నన్నేసాబ్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు

పీడీఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఒకటవ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కోజా కాలనీలో పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. మినీ ట్రక్కులో తరలిస్తున్న సుమారు 42 బస్తాల బియ్యాన్ని సీజ్ చేసి డ్రైవర్ ఖలీంఖాన్‌ను అదుపులోకి తీసుకున్నారు. పీడీఎస్ బియ్యం అక్రమ వ్యాపారం చేస్తారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న సుమేర్ సుల్తాన్ వద్ద ఖలీంఖాన్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. 48గంటల వ్యవధిలో సుమేర్ సుల్తాన్‌కు చెందిన వాహనం రెండోది పట్టుబడడం గమనార్హం.

కాంగ్రెస్ పార్టీ విద్యకు పెద్ద పీట వేస్తుంది

- రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

నవతెలంగాణ -ధర్పల్లి



క్రీడాజ్యోతిని వెలిగించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి

రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కారులో విద్యకు ప్రాధాన్యం ఇస్తూ, అత్యధిక నిధులు కేటాయించి ప్రభుత్వ పాఠశాలలకు పెద్ద పీట వేస్తుందని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని దుబ్బాక గ్రామములోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడా పోటీల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం క్రీడాజ్యోతి వెలిగించి క్రీడలను ప్రారంభించారు. ఈసందరంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. కులాలను విడదీసే గురుకులాలను ఏర్పాటు చేసి, ఒకకులం విద్యార్థులు మరో కులం విద్యార్థులతో కలవకుండా చేసి, విద్యార్థులకు కనీస సౌకర్యాలు ఏర్పర్చక అనేక ఇబ్బందులకు గురిచేసింది కేసీఆర్ ప్రభుత్వమని దుయ్యబట్టారు. గత పది నెలలుగా కాంగ్రెస్ పార్టీ అనేక అభివృద్ధి పనులు చేస్తూ ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేస్తుందని అన్నారు. కాస్మొటిక్ చార్జీలను పెంచిందని , విద్యార్థులకు సన్నబియ్యం అందించడమే కాకుండా వారికీ మెస్ చార్జీలను పెంచి, మంచి పోషిక ఆహారం అందిస్తుందన్నారు. ఉపాధ్యాయుల కొరత లేకుండా కొలువుల జాతర నిర్వహించి వేల ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టిందన్నారు. నియోజకవర్గంలో ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ పాఠశాల రాబోతుందని తెలిపారు. క్రీడల్లో రాణించేందుకు క్రీడా యూనివర్సిటీ రాబోతుందని అన్నారు. మండల స్థాయి క్రీడల్లో మొత్తం 19 టీంలు పాల్గొనున్నాయని, అందులో 11 టీంలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కాగా 8 ప్రైవేటు పాఠశాల విద్యార్థులు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడల్లో పాల్గొంటున్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ఓటమి అనేది గెలుపునకు నాంది అని అన్నారు. కార్యక్రమలో జిల్లా విద్యాధికారి అశోక్, పిఆర్‌టీయు అధ్యక్ష, కార్యదర్శులు మోహన్‌రెడ్డి, కిషన్, ప్రధానోపాధ్యాయులు శశికళ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్మూర్ చిన్న బాలరాజ్, సొసైటీ చైర్మెన్లు చెలిమెల మల్లికార్జున్, జనార్దన్ రెడ్డి, నాయకులు భగవాన్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, జాన్‌రెడ్డి, ప్రతాప్ గౌడ్, గోవర్ధన్, మంగిత్యా నాయక్, చెలిమెల నర్సయ్య, చెలిమెల శ్రీనివాస్, మండలంలోని ఉపాధ్యాయులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సింగిల్ విండో చైర్మన్‌గా బుర్రోళ్ళ అశోక్ ఏకగ్రీవ ఎన్నిక

నవతెలంగాణ-మాక్లూర్



చైర్మన్‌ను సన్మానిస్తున్న నాయకులు

మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం చైర్మన్‌గా బుర్రోళ్ల అశోక్ ను డైరెక్టర్లు ఏకగ్రీవంగా మంగళవారం ఎన్నుకున్నారు. గత కొన్ని రోజులక్రితం గోపు లక్ష్మి చైర్మన్ పదవికి రాజీనామా చేయడంతో అప్పటి నుంచి ఇంఛార్జి చైర్మన్‌గా బుర్రోల్ల అశోక్ ఉన్నారు. రెగ్యులర్ చైర్మన్ ఎన్నికను, ఎన్నికల అధికారి అసిస్టెంట్ రిజిస్టర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎన్నికలు ఉదయం 9 గంటలకు ప్రారంభించారు. సమయానికి రాని ఆరుగురు డైరెక్టర్లను లోపలికి అనుమతించలేదు. సమయానికి వచ్చిన ఏడుగురు డైరెక్టర్లతో ఎన్నికలు నిర్వహించారు. అందులో ప్రతిపక్షం నామినేషన్ వేయలేనందున బురోల్ల అశోక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు సన్మానాలు చేసి టపాసులుకాల్చి స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, అధికారులు సిఐ శ్రీనివాస్, ఎస్సై రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఏర్గట్ల కేజీబీవీని సందర్శించిన జీసీడీఓ

నవతెలంగాణ-ఏర్గట్ల



మాట్లాడుతున్న జీసీడీవో

మండలకేంద్రంలోని కేజీబీవీని మంగళవారం జీసీడీఓ (గర్ల్ చైల్డ్ డెవలప్ మెంట్ ఆఫీసర్) భాగ్యలక్ష్మి సందర్శించారు. విద్యార్థిని అంజలి ఆదివారం భవనం పైనుండి పడిన ఘటన వివరాలను ఉపాధ్యాయురాలు లలిత భార్గవిని అడిగితెలుసుకున్నారు. విద్యార్థులను టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది ఎప్పటికప్పుడు కనిపెడుతూ ఉండాలని అన్నారు. భవనం పైఅంతస్తు పనులు పూర్తి కానందున విద్యార్థులను పైకి ఎక్కనివ్వద్దని సూచించారు. భవనం పైకి వెళ్ళే మార్గాన్ని పని పూర్తి అయ్యేంత వరకు మూసివేయాలని సూచించారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థిని వద్దకు వెళ్లామని, ఆమె ఆరోగ్య పరిస్థితి మెరుగుగానే ఉందని తెలిపారు. వైద్య ఖర్చుల విషయాన్ని పై అధికారులకు తెలిపి, బాధిత కుటుంబానికి సహాయం దిశగా ప్రయత్నిస్తామని అన్నారు.

ఉద్యమస్ఫూర్తి కలిగిన గ్రామం మోతె

- రాష్ట్ర మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి
- ఘనంగా మండల అంతర్ పాఠశాలల క్రీడలు ప్రారంభం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



విద్యార్థులకు షీల్డును అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

ఉద్యమ స్ఫూర్తి కలిగిన మోతె గ్రామం, మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం వేల్పూర్ మండలంలోని మోతే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్ జి ఎఫ్) మండల అంతర పాఠశాలల క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి, క్రీడల పతాకాన్ని ఆవిష్కరించి, మండల క్రీడలను ప్రారంభించారు. విద్యార్థుల మార్చ్ ఫాస్ట్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఉద్దేశించి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ...ఆనాడు ఉద్యమ నాయకులు కేసీఆర్ ఉద్యమ స్ఫూర్తిని పొందేందుకు మోతే మట్టిని ముడుపు కట్టి తెలంగాణ భవన్‌కు తీసుకెళ్లారని గుర్తు చేశారు.మళ్ళీ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి హోదాలో మోతె వచ్చి ముడుపు విప్పారన్నారు. ఆటల్లో గెలుపోటములు సహజమని, విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని అలవరచుకోవాలన్నారు. జీవితంలో ఎదురయ్యే అటుపోటులను ఎదుర్కొని నిలబడటానికి క్రీడలు మనకు మనోనిబ్బరాన్ని, ధైర్యాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుల్లోనే కాకుండా క్రీడల్లో కూడా ప్రోత్సహించాలన్నారు.

తమ కుంటుంబం మొత్తం క్రీడల బ్యాక్ గ్రౌండ్ నుండి వచ్చినవారమేనన్నారు. ప్రస్తుత సోషల్ మీడియా, స్మార్ట్ ఫోన్ యుగంలో క్రీడలు అంటే మక్కువ ఉన్న సురేష్, పిఈటిలు అందరూ కలిసి క్రీడలు ఇంత గొప్పగా నిర్వహించడానికి ముందుకు రావడం శుభపరిణామమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాయులు, పీఆర్టీయూ నాయకులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

అద్దె ఆర్టీసీ బస్సులో చోరీకి యత్నించిన డ్రైవర్‌పై చర్యలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఆర్టీసీ బస్సులో చోరీకి యత్నించిన అద్దె బస్సు డ్రైవర్ పై అధికారులు చర్యలు తీసుకున్నారు. వరంగల్ నుంచి నిజామాబాద్ వస్తున్న బస్సులో డ్రైవర్ రామ్మోహన్ రెడ్డి తన పక్కన ఉన్న ప్రయాణికుల బ్యాగ్ నుంచి బంగారు ఆభరణాలు చోరీకి యత్నించాడు. దీనిని ప్రయాణికులు వీడియో తీసిన విషయం విదితమే. దీనిపై స్పందించిన ఆర్టీసీ ఉన్నతాధికారులు మంగళవారం ఆ డ్రైవర్‌ను విధుల నుంచి తప్పించారు. అనంతరం ఆయన్ను విధుల్లోకి తీసుకోవద్దని అన్ని డిపో మేనేజర్లకు సమాచారం అందించారు.

డీఈవోను సన్మానించిన ప్రిన్సిపాళ్లు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



డీఈవోను సన్మానిస్తున్న ప్రిన్సిపాళ్లు

నూతన డిఇవోగా బాధ్యతలు స్వీకరించిన అశోక్ ను మోడల్ స్కూల్స్ అండ్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్స్ కలిసి శాలువా పూల బొకే తో మంగళవారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ ఆదర్శ పాఠశాల, కళాశాల లో విద్యాబోధన బాగా జరుగుతుందని, వీటి నుండి ప్రతి సంవత్సరం మంచి ఫలితాలు వస్తున్నాయని అన్నారు. ఈసంవత్సరం కూడా పదవ తరగతి ఇంటర్మీడియట్‌లో మంచి ఫలితాలు వచ్చేటట్టు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ చెప్పారు. కార్యక్రమంలో నోడల్ అధికారులు సుధారాణి, ప్రవీణ్ కుమార్, డాక్టర్ దశరథ్ యాదవ్, శ్యాం కుమార్, ఫెరోజ్ ఖాన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ డెలివరీ బాయ్‌కి సన్మానం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



నర్సింలును సన్మానిస్తున్న గ్రామస్తులు

బాల్కొండ నియోజక వర్గంలోని రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామంలో మంగళ వారం ఇండియన్ గ్యాస్ డెలివరీ బాయ్ సేవలను మెచ్చి గ్రామస్తులు సత్క రించారు. మండల కేంద్రా నికి చెందిన బంగారి నర్సింలు స్థానిక ఇండియన్ గ్యాస్ కంపెనీలో గ్యాస్ డెలివరీ బాయ్ గా సేవలందిస్తున్నాడు. మండల కేంద్రానికి సుమారు యాభై కిలోమీటర్లకు పైగా దూరంలో ఉన్న మానాల దాని చుట్టుపక్కల తండా గ్రామ పంచాయతీలకు ఏ కాలమైనా ఇబ్బంది పడకుండా గ్యాస్ డెలివరీ బాయ్‌గా మంచి సేవలు అందిస్తూ అందరి మన్ననలు పొందాడు. దీంతో బంగారి నర్సింలు సేవలను కొనియాడుతూ మానాల గ్రామ పెద్దలు శాలువాతో సత్కరించి, మిఠాయిలు తినిపించారు. కార్యక్రమంలో బాదనవేని రాజారాం, డేగవత్ తిరుపతి, బుర్ర శంకర్, జూల భూమన్న, సుందర్, గంగ నరసయ్య రాజేశం, రాజారెడ్డి, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

రైతులవద్ద వసూళ్లు చేస్తే చర్యలు

- ఏఎంసీ చైర్మన్ ముప్పగంగారెడ్డి
- మార్కెట్ యార్డ్ సందర్శన

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



మాట్లాడుతున్న ముప్పగంగారెడ్డి

శ్రద్ధానంద్ గంజ్‌లోగల మార్కెట్ యార్డ్‌ను ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి మంగళవారం సందర్శించారు. అధికా రులతో అక్కడ ఉన్న ఉద్యోగులతో మాట్లాడారు. ఒక్కోక్క లోడ్ లారీకీ 500 రూపాయలు మాత్రమే చెల్లించాలని రైతులకు తెలిపారు. గతంలో ఒక్కో సంచికి 4 రూపాయల చొప్పున ట్రాన్స్‌పోర్ట్ సిబ్బంది తీసునేవారని, రైతుల దగ్గర ఎవరైనా పైసల వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శ్రద్ధానంద్ గంజ్ మార్కెట్‌లో డంపింగ్ యార్డ్ స్థలం పరిశీలించిన నిజామాబాద్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్‌కు సాధ్యమయినంత త్వరగా డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరించాలని తెలిపారు. కార్యక్రమం లో మార్కెట్ కమిటీ సెక్రటరీ అపర్ణ, ఏఎంసి డైరెక్టర్ మొహమ్మద్ ఈస, గురుదాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

నవతెలంగాణ-డిచ్‌పల్లి



ఇందల్ వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన కళ్ళు కుండల సాయిలు(39) సోమవారం టీవీఎస్ ఎక్సెల్‌పైన గ్రామం నుండి తన ఇంటికై వెళ్తుండగా ప్రమద వశాత్తూ రచ్చ బండ దగ్గర గచ్చుకు ఢీ కొన్నాడు. తీవ్ర గాయాలు కావడం తో వెంటనే చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ హెచ్ ఓ మనోజ్ కుమార్ తెలిపారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి మర్చూరికి తరలించినట్లు అయన వివరించారు.

నవతెలంగాణ

3

కామారెడ్డి

బుధవారం | నవంబర్ 13, 2024 | www.navatelangana.com

విద్యతోనే ఉన్నత స్థాయికి ఎదగొచ్చు



నవతెలంగాణ-తాడ్వాయి

విద్యతోనే విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగవచ్చని మాజీ సర్పంచ్ మోటివేషన్ స్పీకర్ బండారు సంజీవులు అన్నారు. మంగళవారం కృష్ణజివాడి జిల్లా ఉన్నత పాఠశాల విద్యార్థులకు రాజరాజేశ్వర ఆలయ ప్రాంగణంలో అవగాహనా సదస్సును నిర్వహించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో నూతన మెలకువలు నేర్చుకొని కాలానుగుణంగా సరికొత్త అంశాలు నేర్చుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామస్వామి, ఉపాధ్యాయులు గంగాధర్, గిర్మ బోయ రమేష్, నివేదిత, సుజాత, గ్రామస్తులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగులకు వైద్య పరీక్షలు



కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

నవతెలంగాణ-బోధన్

పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో మంగళవారం విశ్రాంత ఉద్యోగులకు ఉచిత కంటివైద్య పరీక్షలు నిర్వహించారు. హైదారాబాద్‌లోని మాసాబ్ ట్యాంక్‌లో గల మెడివిజన్ కంటి ఆస్పత్రి వైద్యులు దీప్‌సింగ్, ఆంజనేయులు విశ్రాంత ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి సంబంధిత సమస్యలున్న వారికి మెడివిజన్ ఆస్పత్రికి రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.రాజేశ్వర్, సంఘం ప్రతినిధులు సాయిలు, ఇస్మాయిల్, బాబు రావు, వీరాగౌడ్, కిషన్, పాపా రావు, శౌరయ్య, అన్నమేరి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే

గ్రూప్-3 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

- **జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

నవతెలంగాణ-కామారెడ్డి

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే గ్రూప్ - 3 పరీక్షను పకడ్బందీగా, ఎలాంటి సమస్యలకు తావివ్వకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో గ్రూప్ 3 పరీక్ష నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నెల 17, 18 తేదీలలో జరిగే పరీక్షలకు ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో కామారెడ్డి పట్టణంలో 20 కేంద్రాలలో 8268 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. ఆయా పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని, ప్రతీ కేంద్రంలో సి.సి.కెమరాలు ఏర్పాటు చేయాలని, ఆయా కేంద్రాల్లో ఎవరినీ అనుమతించకూడదని తెలిపారు. అన్ని కేంద్రాలను పోలీసు అధికారులు ముందస్తుగా స్క్రీనింగ్ చేయాలని తెలిపారు. కేంద్రానికి ప్రహరీ గోడ లేనట్లయితే అదనంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతీ కేంద్రం వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటుతో పాటు బయో మెట్రిక్ అటెండెన్స్ తీసుకోవాలని తెలిపారు. అభ్యర్థులను కేంద్రంలోకి అనుమతించే ముందు వారిని క్షుణ్ణంగా పరిశీలించి పంపించాలని, మగ, ఆడ అభ్యర్థులను విడివిడిగా వెరిఫై చేయాలని అన్నారు. ప్రతీ కేంద్రంలో సి.సి.కెమెరాలు, ఫర్నిచర్, తాగునీరు, మరుగుదొడ్లు, మెడికల్ టీమ్ ఉండేవిధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించే పరీక్షకు నాలుగు రూట్లలో జాయింట్ రూట్ అధికారులతో విజిట్ చేయాలని తెలిపారు. ఆయా కేంద్రాల్లో అవసరమైన ఇన్విజిలేటర్లను నియమించుకోవాలని సూచించారు. ఈ నెల 14న శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు సమయానుకూలంగా పరీక్షకు ముందు, పరీక్ష అనంతరం ఆర్టీసీ బస్సులను నడిపించాలని ఆర్టీసీ డిపో మేనేజర్‌ను ఆదేశించారు. పరీక్ష సమయంలో విద్యుత్ అంతరాయం కలుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని విద్యుత్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రతీ సెంటర్‌లో ఫస్ట్ ఎయిడ్ కిట్‌తో పాటు ఏఎన్ఎంలను నియమించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిని ఆదేశించారు. అభ్యర్థులు టీజీపీఎస్సీ పోర్టల్ నుంచి హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో శానిటేషన్ నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. అలాగే కేంద్రాల్లో ఎలాంటి పోస్టర్లు, హోర్డింగ్స్, ప్రచార సామాగ్రిలను తొలగించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను పరీక్షల నిర్వహణ సమయంలో మూసివేయించాలని పోలీసు అధికారులకు సూచించారు. పరీక్ష హాలులోకి ఎవరిని సెల్‌ఫోన్‌తో అనుమతించబోమని, కేవలం చీఫ్ సూపరింటెండెంట్‌లకు మాత్రమే అనుమతిస్తామని పేర్కొన్నారు. బయటి వ్యక్తులు, మీడియా ప్రతినిధులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించకూడదని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష సమయానికి అరగంట ముందే హాజరు కావాలని, సెల్‌ఫోన్, క్యాలికులేటర్, ఎలక్ట్రానిక్ గూడ్స్, గాడ్జెస్‌లను, ఎలాంటివి పరీక్ష హాలులోకి అనుమతించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్షలను సాఫీగా ఎలాంటి మాల్ ప్రాక్టీసుకు తావివ్వకుండా ప్రశాంతంగా నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, అదనపు ఎస్పీ కే.నరసింహరెడ్డి, డీఎస్పీ నాగేశ్వర్ రావు, రీజనల్ కోఆర్డినేటర్ కే.విజయకుమార్, ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ వేణుగోపాల్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.చంద్రశేఖర్, జడ్పీ సిఈఓ చందర్, డి.ఈ. ఒ. రాజు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ అశిష్ సాంగ్వాన్

బెల్లాల్ చెరువులో చేపల విడుదల



చెరువులో చేప పిల్లలను వదులుతున్న పలువురు

నవతెలంగాణ-బోధన్

మండలంలోని బెల్లాల్ చెరువులో మంగళవారం బోధన్ తహశీల్దార్ విఠల్ చేప పిల్లలను విడుదల చేశారు. లక్షా 99 వేల 500 చేప పిల్లలు మంజూరయ్యాయని వాటిని మత్స్యకారుల ఉపాధి కోసం బెల్లాల్ చెరువులో విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని వాటిని మత్సకారులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ విఠల్ సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తూము శరత్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పాషా మొయినుద్దీన్, నాయకులు అంకు దామోదర్, మత్స్యశాఖ అధికారులు, మత్స్యసహకార సంఘం నాయకుడు కోట అబ్బయ్య తదితరులు ఉన్నారు.

శిథిలావస్థ భవనాన్ని పరిశీలించిన డీఆర్డీఏ పీడీ



పీడీకి సమస్యను వివరిస్తున్న అధికారులు

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రంలోని వీవోఏల భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో దానిని డీఆర్డీఏ పీడీ సాయ గౌడ్ మంగళవారం పరిశీలించారు. గ్రామపంచాయతీ ఆధీనంలోనున్న ఈ భవనాన్ని డ్వాక్రా మహిళలు సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి కేటాయించగా, అది ఐకెపికి రిజిస్ట్రేషన్ అయినట్లయితే దానిని మరమ్మతులు చేపట్టడానికి అనుమతులు తీసుకోవాలన్నారు. భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో తాత్కాలిక మరమ్మతులను చేపట్టడానికి ఆయన అంగీకరించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం సాయిలు, ఏపిఎం చిన్నయ్య, మండల సమైక్య అధ్యక్షురాలు లసింగారి లక్ష్మి, కార్యదర్శి ఎస్.స్వరూప, సిఏలు పాల్గొన్నారు.

ఏకలవ్య గురుకులంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

- **ఈ నెల 21 వరకు గడువు**

నవతెలంగాణ-కామారెడ్డి

జిల్లాలోని గాంధారిలో గల ఏకలవ్య గురుకులంలో పనిచేసేందుకు ఔట్ సోర్సింగ్ పద్ధతిన కాటరింగ్ అసిస్టెంట్ (01), మెస్ హెల్పర్ (05), శానిటేషన్ (02), ఎలక్ట్రీషియన్ కమ్ ప్లంబర్ (01), స్టాఫ్‌నర్స్ (01) పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేటరింగ్ విభాగంలో డిగ్రీ పూర్తి చేసిన వారు అర్హులని పేర్కొన్నారు. మెస్ హెల్పర్, శానిటేషన్ కోసం 10వ తరగతి, ఎలక్ట్రీషియన్ కమ్ ప్లంబర్ పోస్టుకు 10వ తరగతితోపాటు ఐటిఐ లేదా పాలిటెక్నిక్, స్టాఫ్‌నర్స్ కొరకు బీఎస్సీ నర్సింగ్, జీయన్ఎం రెండున్నర సంవత్సరాలు అనుభవం ఉండాలని సూచించారు. కనీసం 50 పడకల ఆసుపత్రిలో ఒక సంవత్సరంపాటు పనిచేసిన అనుభవం ఉండాలని పేర్కొన్నారు. దరఖాస్తులను ఈ నెల 21లోపు గాంధారిలో ఏకలవ్య గురుకులంలో సమర్పించాలని తెలిపారు. నూతనంగా ఏర్పడిన కామారెడ్డి జిల్లాలో పదవ తరగతి పూర్తి చేసిన బోనాఫైడ్ గల అభ్యర్థులు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. పూర్తి మెరిట్ ఆధారంగా నియామకాలు చేస్తామని, ఇవి పూర్తి తాత్కాలిక పోస్టులని, రెగ్యులర్ ఉద్యోగుల నియామకం కోసం ఇది వరకే నోటిఫికేషన్ విడుదలైందన వీరి తొలగింపు ఏ క్షణంలోనైనా జరగవచ్చని వివరించారు. పూర్తి వివరాలకు గాంధారి ప్రిన్సిపాల్ 8005545951 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

రాష్ట్ర ఉపాధ్యక్షునిగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్



నవతెలంగాణ-బాన్సువాడ (నసురుల్లాబాద్)

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా బాన్సువాడ తొలి మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బాన్సువాడ పట్టణ కాంగ్రెస్ సీనియర్ నేత ఎండి దావూద్ ఎన్నికైన జంగం గంగాధర్‌ను ఘనంగా సన్మానించారు. అలాగే బాన్సువాడ మున్సిపల్ వైస్‌చైర్మన్ జుబేర్ మున్సిపల్ పాలకవర్గ కొందరు సభ్యులు ఘనంగా సన్మానిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఎన్నిక పట్ల పద్మశాలి సంఘం నాయకులు జిల్లా కాశీనాథ్, గూడ శ్రీనివాస్, గొంట్యాల బాలకృష్ణ, రామచందర్, కౌన్సిలర్ శ్రీనివాస్, నందల శంకర్, గోస్కి సాయిప్రసాద్, పట్టణ పద్మశాలి సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థులకు సన్మానం



విద్యార్థులను సన్మానించిన మాజీ జడ్పీటీసీ

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

రాష్ట్రస్థాయి కోకో పోటీలకు ఎంపికైన విద్యార్థులకు మాజీ జెడ్పీటిసి మనోహర్ రెడ్డి మంగళవారం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని బొల్లారం జిల్లా పరిషత్ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న హారిక, నవీన్ రాష్ట్రస్థాయి కోకో పోటీలకు ఎంపిక కావడం చాలా హర్షనీయమని ఆయన అన్నారు. ఆయన వెంట పిఈటి సుకుమార్ గౌడ్ ఉన్నారు.

సమగ్ర కుల గణన కుటుంబ సర్వేకు

ప్రజలందరూ సహకరించాలి

- **జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు**

నవతెలంగాణ-కామారెడ్డి

సమగ్ర కుల గణన కుటుంబ సర్వేకు ప్రజలందరూ సహకరించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కామిని సుదర్శన్ నేత అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కామిని సుదర్శన్ నేత హాజరై ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర కులగణన కుటుంబ సర్వేకు ప్రజలందరూ సహకరించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కమిటీని వేశారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి టౌన్ వైస్ ప్రెసిడెంట్‌గా సామల బాలనర్సయ్యను, కామారెడ్డి టౌన్ ప్రధాన కార్యదర్శిగా అల్వాల గోపాల్, టౌన్ సెక్రటరీగా కొండం చంద్రమౌళి, టౌన్ జాయింట్ సెక్రెటరీగా వెలగొండ దినేష్‌ను నియమించారు. కామారెడ్డి టౌన్‌లో ప్రతి వార్డుకు ఇన్చార్జిలను నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చింతల శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెర రాజయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు మంజుల, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ రాజేందర్, కామారెడ్డి టౌన్ అధ్యక్షులు నర్సింహులు, ఎల్లారెడ్డి నియోజకవర్గం ఇన్చార్జి శ్రవణ్ కుమార్ గౌడ్, యూత్ ఇన్చార్జి అఖిల్ రావు, కామారెడ్డి టౌన్ బీసీ నాయకులు సామల బాల నరసయ్య, కొండం చంద్రమౌళి, యువకులు తదితరులు, పాల్గొన్నారు.



నూతనంగా ఎన్నికైన కమిటీ

బాధితులకు పరామర్శ

నవతెలంగాణ-నిజాంసాగర్

మండల కేంద్రంలోని బంజేపల్లి గ్రామానికి చెందిన సుంకరి ఎల్లయ్య, మాజీ సర్పంచ్ బేగారి రాజు కొన్ని రోజుల క్రితం వేరే వేరే ప్రదేశాలలో రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారిని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లికార్జున్ వారి ఇంటికి వెళ్లి మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబీకులకు ధైర్యం చెప్పి త్వరగా కోలుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు అనిస్, గాండ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం



కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని దుబ్బ తండ గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు నిర్వహించారు. క్లబ్ ఆఫ్ మొబైల్ వాహనంలోనే కంటి వైద్య పరీక్షలను వైద్యులు నిర్వహించారు. గ్రామానికి చెందిన సుమారు 50 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి, ఇందులో 12 మందికి మోతి బిందు ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ రీజినల్ మేనేజర్ గంగారెడ్డి, జిల్లా ఆర్గనైజర్ సూర్యనారాయణ, లయన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి ప్రతినిధులు, కదం ప్రకాష్‌రావు, బంజశంకర్, మెర్సి, మనోజ్ కుమార్, లయన్స్ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

వెల్లివిరిసిన మతసామరస్యం

- **ఆలయాభివృద్ధికి ముస్లింల విరాళం**

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ గ్రామ సమీపంలోని మత్తడి పోచమ్మ ఆలయ అభివృద్ధి కోసం ముస్లింలు మంగళవారం విరాళాలు అందజేశారు. మత్తడి పోచమ్మ ఆలయ అభివృద్ధి కోసం 18 కుల సంఘాల ఆధ్వర్యంలో ఆలయ కమిటీని ఏర్పాటు చేశారు. ఆలయ పునర్ నిర్మాణ అభివృద్ధిలో భాగంగా సోమవారం నుంచి ఆలయ కమిటీ సభ్యులు గ్రామంలో వ్యాపార వాణిజ్య సముదాయాల వద్దకు వెళ్లి విరాళాలు అడుగుతున్నారు. అయితే మండల కేంద్రానికి చెందిన చికెన్ సెంటర్ నిర్వాహకులు షాదుల్లా రూ.11 వేల నగదును, అదేవిధంగా ఆల్ మయూరి ఇంజనీరింగ్ నిర్వాహకులు యజమాని అబ్దుల్ వహాబ్ ఆలయ అభివృద్ధికి తన వంతు ఆర్థిక సాయం అందజేశారు. వీరితో పాటు మరికొందరు ముస్లింలు ఆలయ అభివృద్ధికి విరాళాన్ని అందజేసి మతసామరస్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు శంకర్ గౌడ్, అధ్యక్షులు దురిశెట్టి అశోక్, ఉపాధ్యక్షులు ఆకుల సంగయ్య, కార్యవర్గ సభ్యులు మారుతి, మనోహర్, బాలయ్య, పోశెట్టి, రవి, వెంకటేశం, బైరయ్య, రాజారాం, విజయ్, లక్ష్మీనారాయణ, రాజు, నగేష్, కుల సంఘాల పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.



ఆలయాభివృద్ధికి విరాళం అందజేస్తున్న ముస్లింలు

ఘనంగా ఆలయ వార్షికోత్సవ వేడుకలు

- **అన్నదాన కార్యక్రమం**

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రమైన రెంజల్ గ్రామంలో ముత్యాలమ్మ నాలుగో వార్షికోత్సవం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. వేదమంత్రాలతో యజ్ఞం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పోతరాజు మదన్, ప్రధాన కార్యదర్శి బొడిగ రవికుమార్, ప్రధాన కార్యదర్శి పోచయ్య, ఆలయ కమిటీ అధ్యక్షులు మెట్టు రంజిత్ కుమార్, ప్రధాన కార్యదర్శి శరత్, జక్కులి అబ్బయ్య, గైని ఆనంద్ కుమార్, ప్రభాకర్, మోహన్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత పశువైద్య శిబిరాన్ని

సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-భిక్కనూర్

తెలంగాణ పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారి దేవేందర్ తెలిపారు. మంగళవారం మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఆవులు, గేదెలు వ్యాధుల బారిన పడకుండా చూసుకోవాలని గర్భకోశ వ్యాధులకు తగిన చికిత్సలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి పశువుకు అన్ని రకాల టీకాలు వేసుకోవాలని, సమీకృత దాన వాడి ఎక్కువ పాలు దిగుబడి పొందాలని సూచించారు. దూడలకు నట్టల నివారణ మందులు, పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్సలు, కృత్రిమ గర్భధారణ, సాధారణ చికిత్సలు చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకేంద్రం అధ్యక్షులు లక్ష్మారెడ్డి, జంగంపల్లి పశువైద్యాధికారి అనిల్ రెడ్డి, సిబ్బంది కృష్ణ, మహేష్, సురేష్, భరత్, సందీప్, గంగారెడ్డి, పాడి రైతులు తదితరులున్నారు.



పశువులకు టీకాలు వేస్తున్న పశువైద్యాధికారి

అవిశ్వాస తీర్మాన ఫలితాలను ప్రకటించాలి

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని బస్వాపూర్ గ్రామంలోని సహకార సంఘం అవిశ్వాస తీర్మాన ఫలితాలను ప్రకటించాలని ఇన్చార్జి సొసైటీ చైర్మన్ స్వామి తెలిపారు. 'ఏప్రిల్ నెలలో సొసైటీ కార్యాలయంలో అవిశ్వాస తీర్మానం ఫలితాలు ప్రకటించవద్దని హైకోర్టు ఆర్డర్ తీసుకోవడంతో ఆ ఫలితాలను ప్రకటించలేదు. సెప్టెంబర్ నెలలో ప్రకటించవద్దు అని ఇచ్చిన హైకోర్టు ఆర్డర్‌ను అనంతరం ఫలితాలు తెలియజేయవచ్చని కొట్టు వేసింది. అక్టోబర్ నెలలో అవిశ్వాస తీర్మాన ఫలితాలను తెలియజేయాలని డిసిఓకు వినతిపత్రం అందజేశాం. నేటి వరకు ఫలితాలు వెల్లడించలేదు. న్యాయవ్యవస్థ ఇచ్చిన ఆదేశాల ప్రకారం అవిశ్వాస తీర్మానం ఫలితాలను విడుదల చేసి ఎవరికి అనుకూలంగా ఉన్నాయో తెలియజేయాలి. లేకుంటే సహకార శాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తాం.' అని స్వామి తెలిపారు.

గర్భిణీల, శిశువుల వివరాలు సేకరించాలి

నవతెలంగాణ-భిక్కనూర్

గర్భిణీ స్త్రీలు, శిశువుల వివరాలను గ్రామాలలో సేకరించాలని మండల వైద్యాధికారి దివ్య తెలిపారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశావర్కర్లతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో రొటీన్ ఇమ్యునైజేషన్, హెడ్ కౌంట్ సర్వే వివరాలు సేకరించాలని అలాగే స్త్రీలు, శిశువుల వివరాలు, టీకాలు, టీకాలు వేసుకోని పిల్లల వివరాలు ఇంటింటికి వెళ్లి సేకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ వెంకటరమణ, వైద్య సిబ్బంది తదితరులున్నారు.

ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి కృషివల్లే బస్సు ప్రారంభం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

రాష్ట్ర మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి కృషివల్లే మానాల నుండి ఎల్లారెడ్డిపేటకు బస్సు ప్రారంభం అయ్యిందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దేగవత్ తిరుపతి నాయక్ అన్నారు. మంగళవారం ఆయన బాల్కొండ నియోజకవర్గంలోని రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాలలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బస్సు ప్రారంభం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.గత పదేళ్లలో ఏనాడు కూడా ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డికి కాంగ్రెస్ నాయకులు బస్సు కోసం వినతి పత్రం ఇవ్వలేదని గుర్తు చేశారు. అదే కాంగ్రెస్ నాయకులు నేడు వినతిపత్రం ఇచ్చిన ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి పట్టించుకోలేదని చెప్పడం దుర్మార్గమన్నారు. కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు అర్ధరహితమన్నారు.అటవీశాఖ అనుమతి తీసుకొని రూ.18 కోట్లతో మానాల, మరిమాడ్ల రోడ్డును బాగు చేయించింది ప్రశాంత్ రెడ్డిని అన్నారు.అభివృద్ధి ఒకరు చేస్తే, పేరు మరొకరిది చెప్పుకుంటూ కాంగ్రెస్ నాయకులు పబ్బం గడుపుతున్నారని విమర్శించారు. సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ పిసరి భూమన్న, ఏఎంసీ డైరెక్టర్ సుందర్, టాక్స్ డైరెక్టర్ జూల భూమన్న, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాయిని రాజేశం, నాయకులు గంగనర్సయ్య, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

రైలు భోగిలో రెండేళ్ల బాబు

- వదిలి వెళ్ళిన గుర్తుతెలియని వ్యక్తులు

నవతెలంగాణ-కంఠేశ్వర్



దేవగిరి ఎక్స్‌ప్రెస్ సోమవారం సాయంత్రం 4:30 నిజామాబాద్ నుండి ముంబాయికి బాసర స్టేషన్ వద్ద ఎస్6 కోచ్‌లో గుర్తు తెలియని వ్యక్తులు ఒక బాబును వదిలి వెళ్లారని రైల్వే పోలీస్ స్టేషన్ ఎస్ఐ సాయి రెడ్డి మంగళవారం తెలిపారు. రెండుసంవత్సరాలుగల బాబు ఏడుపును రైల్వే సిబ్బంది గమనించారు. బాబు వాళ్ళు ఎవరైనా ఉన్నారా.. అని మొత్తం కోచ్‌లు అన్నీ బాబును చూయిస్తూ వెతికినా ఎవరూ బాబు గురించి తెలియదని చెప్పారు. వెంటనే బాబును నిజామాబాద్‌కు తీసుక వచ్చి బాసర స్టేషన్ మాస్టర్ ఇచ్చిన మెసేజ్ ప్రకారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు. అనంతరం బాబును చైల్డ్ వెల్ఫేర్ నిజామాబాద్ వారికి అప్పగించారు. ఈ ఫొటోలో ఉన్న బాబును ఎవరైనా గుర్తిస్తే రైల్వే ఎస్ఐ సాయిరెడ్డి నెంబర్ 8712658591 కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు.

వికారాబాద్ కలెక్టర్‌పై, ఉద్యోగులపై దాడి సరికాదు

- టీఎన్జీవో జిల్లా సంఘం ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగుల నిరసన

నవతెలంగాణ-కంఠేశ్వర్/కమ్మర్‌పల్లి/బాల్కొండ

విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్‌ని కొంతమంది రైతుల పేరు మీద జరిపిన దాడికి, కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ యొక్క ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి మీద జరిగిన దాడిని టీఎన్‌జీవోఎస్ నిజామాబాద్ జిల్లా పక్షాన తీవ్రంగా ఖండించారు. మంగళవారం నిరసనగా టీఎన్జీవో కేంద్ర సంఘ అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ఎం హుస్సేన్ ఆదేశాల మేరకు నూతన జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్, జిల్లా కార్యదర్శి నేతికుంటశేఖర్, అధ్యక్షతన, జిల్లా ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి, విధులకు హాజరై నిరసన వ్యక్తం చేశారు. అనంతరం టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.. దోషులు ఎంతటి వారైనప్పటికీ చట్ట పరిధిలో శిక్షలు విధించాలన్నారు. కలెక్టర్ ప్రతీక్ మీద



బాల్కొండ: నిరసన తెలుపుతున్న తహసీల్దార్, సిబ్బంది

జరిగిన దాడి పట్ల ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉద్యోగుల మీద దాడులు చేయడం హేయమైన చర్యగా టిఎన్‌జివోఎస్ జిల్లా సంఘం తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు పెద్దోళ్ల నాగరాజు, చిట్టి నారాయణరెడ్డి, కేంద్ర బాధ్యులు పోల శ్రీనివాస్, మచ్చుకురి సతీష్, సలహాదారులు ఆకుల ప్రసాద్, కోశాధికారి దినేష్‌బాబు, జిల్లా ఉపాధ్యక్షులు కేపీ.సునీత, సంజీవయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు జాఫర్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి : విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై దాడి సరైంది కాదని తహసిల్దార్ ఆంజనేయులు అన్నారు. మంగళవారం మండల కేంద్రాల్లోని తహసిల్దార్ కార్యాలయం ముందు వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో కలెక్టర్, ఇతర ఉద్యోగులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. నల్ల బ్యాడ్జి ధరించి విధులు నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ఫార్మా కంపెనీ భూ సేకరణ ప్రక్రియలో భాగంగా గ్రామసభలో పాల్గొనడానికి వెళ్లిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, కొడంగల్ తహసిల్దార్ విజయ్, ఇతర రెవిన్యూ సిబ్బందిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గ్రామస్తులకు ఇబ్బందులు ఉంటే అధికారులకు చెప్పాలి కానీ భౌతిక దాడులకు దిగడం సరికాదు అన్నారు. ప్రభుత్వ స్పందించి దోషులను కఠినంగా శిక్షించాలి అన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శరత్, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

బాల్కొండ : వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, రెవెన్యూ సిబ్బందిపై సోమవారం వికారాబాద్ జిల్లా, కొడంగల్ నియోజకవర్గం లగచర్ల గ్రామంలో ఫార్మాసిటీ కోసం భూసేకరణ కొరకు ప్రజాభిప్రాయం సేకరణకు వెళ్తుండగా వారిపై గ్రామస్తులు దాడి చేసిన విషయం తెలిసిందే. దాడికి నిరసనగా మంగళవారం భోజన విరామ సమయంలో బాల్కొండ తహశీల్దార్‌తో పాటు కార్యాలయ సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. నిందితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

బాసర త్రిబుల్ ఐటి విద్యార్థి ఆత్మహత్యపై విచారణ చేయాలి: పీడీఎస్‌యూ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

బాసర త్రిబుల్ ఐటీలో పియుసి రెండవ సంవత్సరం విద్యార్థి స్వాతి ప్రియ ఆత్మహత్యపై సిబిఐ విచారణ జరిపించాలని పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, పివైఎల్ జిల్లా అధ్యక్షులు వనమాల సత్యం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎక్కడా లేని ఆత్మహత్యలు ఒక్క త్రిబుల్ ఐటీ లోనే ఎందుకు జరుగుతున్నాయని, కొన్ని నెలల క్రితం అరవింద్, శిరీష, బబ్లూ, దీపిక అనే విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. ఆత్మహత్యలకు కారణాలను ప్రభుత్వం బయట పెట్టకుండా, వ్యక్తిగత కారణాలను జోడించి చూపిస్తున్నారని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడకుండా క్యాంపస్‌లోకి విద్యార్థి సం ఘాలను అనుమతించడం లేదని అన్నారు. విద్యార్థుల ఆత్మహత్యలకు కారణాలు తెలుసుకోవడానికి గత సంవత్సరం రేవంత్ రెడ్డి గోడ దుకి లోపలికి పోయారని, వరుస ఆత్మహత్యలపై సిబిఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పిం చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు గొంట్యాల రమేష్, దేవిక, భాస్కర్, నిఖిల్, రాజు, మనోజ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు స్వాగతం పలికిన బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

జగిత్యాల జిల్లాలో జరిగే కార్యక్రమంలో పాల్గొన్నందుకు వెళ్తూ మండల కేంద్రంలో ఆగిన రాష్ట్ర మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి కి పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. జగిత్యాల జిల్లా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటూ చెల్గల్ నుండి జగిత్యాల వరకు చేపట్టిన రైతు పాదయాత్రను కోరుట్లలో ప్రారంభోత్సవంలో పాల్గొనేందుకు వెళ్తూ కాసేపు ప్రశాంత్ రెడ్డి మండల కేంద్రంలో ఆగారు. ఈ సందర్భంగా జాతీయ రహదారి పక్కనే ఉన్న హెూట ళ్లలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి తేనీరు సేవించారు. మండలంలో పార్టీ పరిస్థితి, పలువురు నాయకుల ఆలోచనలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన జగిత్యాలకు తరలి వెళ్లారు. తిరు గు ప్రయాణంలో కమ్మర్‌పల్లి సింగిల్ విండో కార్యాలయం వద్ద అల్పాహారం చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బద్దం చిన్నారెడ్డి, మాజీ సర్పంచ్ గడ్డం స్వామి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మైలారం సుధాకర్, రైతు విభాగం మండల అధ్యక్షులు బద్దం రాజశేఖర్‌పాల్గొన్నారు.

స్పోర్ట్స్ డ్రెస్‌ల వితరణ

నవతెలంగాణ-(వేల్పూర్)ఆర్మూర్

మండలంలోని పచ్చల నడుకుడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాఠశాల పూర్వ విద్యార్థులు మన ఊరు- మన నిధి గ్రూపు సభ్యులు మంగళవారం స్పోర్ట్స్ డ్రెస్సులను వితరణ చేశారు. ఈ సందర్భంగా మన ఊరు- మన నిధి సభ్యులు వొల్లం రవి పటేల్ మాట్లాడుతూ వేల్పూర్ మండలంలోని మోతే ఉన్నత పాఠశాలలో ఈనెల 12 నుండి మూడు రోజుల పాటు జరుగుతున్న మండల స్థాయి క్రీడల సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రమేష్ కుమార్ విద్యార్థులకు క్రీడా దుస్తులు అవసరం అని అడిగడంతో వితరణ చేశారన్నారు. కార్యక్రమంలో గ్రూప్ సభ్యులు వల్లం రవి పటేల్, కోల్లే భోజన్న, గోర్తె చక్రపాణి, ఆది మైపాల్, సూర్ నీడ భాస్కర్, బోండ్ల సచిన్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కేజీబీవి విద్యార్థిని జాతీయస్థాయి క్రీడాపోటీలకు ఎంపిక

నవతెలంగాణ-బాల్కొండ

ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో ఇటీవల ఖమ్మంలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 17 ఖో ఖో పోటీల్లో బాల్కొండలోని కేజీబీవి విద్యార్థినులు మైథిలి, ఆనంది, శ్రీవర్ష పాల్గొన్నారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మైథిలి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైందని మంగళవారం పాఠశాల ప్రత్యేక అధికారి భవాని తెలిపారు. జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థినిని పాఠశాల ప్రత్యేక అధికారి భవాని, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు మగ్గిడి విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ-ఆర్మూర్

ఈనెల 16 వ తేదీ నుండి 18 తేదీ వరకు మెదక్ జిల్లా చేగుంట లో జరిగే ఎస్ జి ఎఫ్ అండర్-14 బాల బాలికల రాష్ట్రస్థాయి టోర్నమెంట్ కి మండలంలోని మగ్గిడి పాఠశాల విద్యార్థి విద్యార్థినీలు విజ్ఞత, హిమప్రియ,ప్రణీత, గుణదీప్ సెలెక్ట్ కావడం జరిగిందని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు మధు మంగళవారం తెలిపారు. వీరు ఎంపిక పట్ల ప్రధానోపాధ్యాయురాలు హరిత, ఉపాధ్యాయులు, గ్రామ మాజీ సర్పంచ్ నర్సయ్య, వీడీసీ సభ్యులు రమేష్, నరేష్, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

నిరుద్యోగులకు సోలార్ పవర్‌పై శిక్షణ

నవతెలంగాణ-కంఠేశ్వర్

సోలార్ పివీ ఇన్స్టాలర్ సూర్య మిత్ర పథకం కింద రాజీవ్ గాంధీ ఐటీఐ కళాశాల నిర్మల్లో సోలార్ పవర్‌కు సంబంధించిన 90 రోజులు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని గ్రీన్ బూర్జ టెక్నాలజీ సిస్టం ప్రాజెక్టు డైరెక్టర్ అమిత్ దేశ్ పాండే మంగళవారం ఒక ప్రకటన తెలిపారు. ఈ కోర్సుకు ఐటీఐ డిప్లమాలో ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ , సివిల్, ఫిట్టర్, వెల్డర్, ఇస్సీ మెడిటేషన్, మెకానికల్ విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. ఈనెల 18 నుంచి ప్రారంభమవుతుందని, అభ్యర్థుల వయస్సు 18 సంవత్సరాలు నిండి ఉండాలని గరిష్ట వయో పరిమితి 30 సంవత్సరాలని తెలిపారు. శిక్షణలో ఉత్తీర్ణ లైన అభ్యర్థులకు సోలార్ తదితర సంబంధి త కంపెనీలలో ఉద్యోగావకాశం కల్పిస్తామని ఆయన తెలిపారు మరిన్ని వివరాలకు 990 854 6640 నెంబర్‌కు సంప్రదించాలని ఆయన కోరారు.

ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-కంఠేశ్వర్



కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

ప్రపంచ న్యూమోనియా దినోత్స వ (12 నవంబర్) సందర్భం గా అంకాపూర్‌లోని ప్రొద్దుటూరు సదా నందరెడ్డి ట్రస్ట్ వృద్ధాశ్రమంలో మెడిక వర్ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు. ఈ శిబిరంలో చాతి వైద్య నిపుణులు డాక్టర్ ప్రశాంత్‌చే వృద్ధులకు బిపి, ఆర్‌బిఎస్, ఈసీజీ వంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రశాంత్ మాటా్డుతూ.. ప్రతి ఒక్కరూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కాలంలో ఎక్కువగా జలుబు, దగ్గు వంటివి వస్తూ ఉండడంతో వైద్యుల సూచనల మేరకు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ శిబిరంలో ఆశ్రమంలోని వృద్ధులు 50 మంది వైద్య పరీక్షలు చేయించుకు న్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

డిగ్రీ మొదటి సెమిస్టర్ పరీక్ష ఫీ తేదీ పొడిగింపు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ విద్యార్థులకు మొదటి సెమిస్టర్ పరీక్షల ఫీ చెల్లింపు తేదీని ఈనెల 12 నుండి ఈనెల 21 వరకు పొడిగించారు. బి ఏ, బీకాం, బీఎస్సీ, బిబిఏ, బిసీఏ - మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు అపరాధ రుసుం లేకుండా ఈనెల 20వరకు రూ. 500 అపరాధ రుసుముతో ఈనెల 21 వరకు ఫీ చెల్లించవచ్చని తెలంగాణ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారిని ప్రొఫెసర్ డాక్టర్ ఎం అరుణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలు తెలంగాణ వర్సిటీ వెబ్సైట్లో పొందుపరచడం జరిగిందని కంట్రోలర్ పేర్కొన్నారు.

18న చలో ఆర్మూర్ జయప్రదం చేయండి

- తొలగించిన మధ్యాహ్న భోజన కార్మికులకు విధుల్లోకి తీసుకోవాలి
- హెడ్మాస్టర్ కార్మికులపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి
- సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

కక్ష సాధింపుగా మధ్యాహ్న భోజన కార్మికులను విధుల్లోంచి తీసేశారని, వారిని వెంటనే విధుల్లోకి తీసుకో వాలని ఈనెల 18న చేపట్టే చలో ఆర్మూర్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా కమిటీ



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. . ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శంకర్ గౌడ్, నూర్జహాన్ మాట్లా డుతూ.. అక్రమంగా తొలగించిన మధ్యాహ్న భోజనకార్మి కులకు విధుల్లోకి తీసుకోవాలని, కార్మికులపై కక్ష సాధింపు చర్యలను ఆర్మూర్ బాలికల పాఠశాల హెడ్మాస్టర్ వనజ రెడ్డి మానుకోవాలని డిమాండ్ చేశారు. 14 సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్న ఎండిఎం కార్మికుల బియ్యంలో పురుగులు వచ్చాయనే సాకుతో తొలగించడం సరికాదన్నారు. కార్మికులను తొలగించడానికి సిఎస్ఎన్‌సి చైర్మన్ ఎమ్మార్‌ోను ఎంఈఓ విచారించకుండానే ఏడవ తారీకు రోజు కొత్తవారిని కూడా తీసుకోక తనకు నచ్చిన వారిని మధ్యాహ్న భోజన కార్మికులుగా పెట్టాలనే సొంత నిర్ణయాన్ని మార్చుకోవాలన్నారు. ఈ సమస్యను పరిష్కరించని యెడల కార్మికులను విధులకు తీసుకునేంతవరకు ఉద్యమాలు చేపడతామని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎండిఎం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండగంగాధర్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జయశంకర్ గౌడ్, జిల్లా నాయకులు నన్నేసాబ్, లత తదితరులు పాల్గొన్నారు.

స్కౌట్స్ అండ్ గైడ్స్ డైమండ్ జూబ్లీ వేడుకల్లో

ప్రతిభ కనబరిచిన సత్యశోధక్ విద్యార్థులు

నవతెలంగాణ-సిరికొండ

హైదరాబాద్‌లోని స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రధాన కార్యాలయంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 75 వసం తాల స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపక దినోత్సవ 'డైమండ్ జూబ్లీ వేడుకల్లో నిజామాబాద్ జిల్లా తరపున స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర ప్రతినిధి కె. సాల్మన్, గైడ్ కెప్టెన్ వనిత ఆధ్వర్యంలో పాల్గొన్న సత్యశోధక్ పాఠశాల విద్యార్థులు వివిధ అంశాలలో అద్భుత ప్రతిభ కనబరిచి ఉత్తమ గ్రేడ్, అవార్డులు సాంధించారని పాఠశాల ప్రిన్సిపాల్ నర్సయ్య తెలిపారు. పాఠశాలకు చెందిన 16మంది స్కౌట్స్ అండ్



గైడ్స్ విద్యార్థులు డి. శ్రీనాథ్, పి. వర్షిత్, ఎ. శ్రీకాంత్ జి. కార్తీక్, జి. అద్వైత్ రెడ్డి, ఆర్. శ్రీశాంత్, యం. శ్రీవర్ధన్, ఎ. రమనీష్, 8మంది గైడ్స్ సి.ఎచ్. కృతిక, బి. భవ్యశ్రీ, డి. శ్రీజ, యన్. స్నితిక, బి. నిధి, బి. పల్లవి సి.ఎచ్. ప్రణవి, జి. సంవిధలు పాల్గొన్నారు. కలర్ పార్టీలో మొదటి స్థానంతోపాటు క్యాంప్ క్రాఫ్ట్, ఎగ్జిబిషన్, భౌతిక సాంస్కృతిక ప్రదర్శనలో ఏ గ్రేడ్ అవార్డులు సాధించారు. బి.శ్రీజ, డి. శ్రీకాంత్‌కు పతాకావిష్కరణ చేసే అరుదైన అవకాశం లభించిందన్నారు. వివిధ విభాగాలలో అవార్డులు, ఉత్తమ గ్రేడ్‌లు సాధించడం పట్ల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య ఆనందాన్ని వ్యక్తం చేశారు.

కాంగ్రెస్‌వి విజయోత్సవాలు కావు.. రాక్షసోత్సవాలు

- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

కాంగ్రెస్‌వి విజయోత్సవాలు కావు రాక్షసోత్సవాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. మంగళవారం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడారు. పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా 26 రోజుల విజయోత్సవాలపైన తెలంగాణ సమాజం మొత్తం కాంగ్రెస్ ఏడాది పాలన చూసి అసహ్యించుకుంటున్నారని, ఆరు నెలలకే కాంగ్రెస్ పార్టీపైన నమ్మకం కోల్పోయి 8 పార్లమెంట్ స్థానాలలో బిజెపిని గెలిపించారు అని అన్నారు. ఈ రోజు ఏ మొఖం పెట్టుకొని ఉత్సవాలు అని వస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఏడాది పాలన మొత్తం కమిషన్లకు కసరత్తులు చేయడం, ఉన్నది లూటి చేయడానికే సరిపోయిందని అన్నారు. వంద రోజుల్లో అమలు చేస్తానన్నా ఆరు గ్యారంటీలకు ఒక్క గ్యారంటీ పూర్తిగా అమలు చేసిన దిక్కు లేదు..! విజయోత్సవాలు అనడానికి సిగ్గుందా అని కాంగ్రెస్ మంత్రులను ప్రశ్నించారు. రైతులకు రుణమాఫీ పూర్తిగా కాలేదని, బోనస్, మహాలక్ష్మి పథకం ఇచ్చావా.. పెన్షన్ 4వేలకు పెంచారని, ఇందిరమ్మ ఇండ్లు కట్టించారా.. నిరుద్యోగ భృతి 4వేలు ఇస్తున్నావని సంబరాలు చేయాలా..? చదువుకునే



ఆడపిల్లలకు ఎలక్ట్రికల్ స్కూటీ ఇచ్చినావని ఉత్సవం చేయమంటావా..? పెళ్ళైన మా ఆడబిడ్డలకు తులం బంగారం ఇచ్చినవ్ అని ఉత్సవ పండగలు చేయాలా అని ప్రశ్నించారు. సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ళ లక్ష్మీనారాయణ. బిజెపి కార్పొరేటర్ మాస్టర్ శంకర్, బిజెపి నాయకులు, ఇల్లందుల ప్రభాకర్, ఇప్పకాయల కిషోర్, ఆనంద్ బట్టికిరి, భాస్కర్ శివ నూరి, మఠం పవన్, పవన్ ముందడ, మారవార్ కృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-ముప్కాల్



మండలంలోని వేంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొత్తపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రంను మంగళవారం వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జైడి చందా రవి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మద్దతు ధర వరికి సన్నాలకు రూ.2,320, దొడ్లకు రూ.2,300 నిర్ణయించినట్టు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 33 రకాల సన్నాలకు రూ.500 రూపాయల బోనస్ అదనంగా పొందాలన్నారు. కార్యక్రమంలో గ్రామ రైతులు, సొసైటీ సిబ్బంది అశోక్, శివ, తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని దర్మోరా, లక్మాపూర్ గ్రామాలో పశు వైద్య, పశు సంవార్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలను పశు వైద్యాధికారులు డా. కిరణ్ దేశ్ పాండే, ఉమామ సహెర్ అధ్వర్యంలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు మంగళవారం నిర్వహించారు కార్యక్రమంలో విఎల్ ఓ వినిత, జేవీఓ కల్యాణి, విఏ పాశా గంగధర్, ఓఎస్ పుష్ప, హెచ్ ఏ మహేశ్వరి, గోపాలమిత్ర సుధీర్, రైతులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్ల పరిశీలన

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టభద్రుల టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా మంగళవారం తహసిల్దా ర్ గజానంద్, డిప్యూటీ తాసిల్దార్ పద్మ జడ్‌పిహెచ్ఎస్ పెర్కిట్ ఉన్నత పాఠ శాల తెలుగు మీడియం గదులను పరిశీలించారు. సాయంత్రం ప్రార్థనకు హాజరై విద్యార్థులను ఉద్దేశించి సందేశాలు అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కుటుంబ వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలి

- అదనపు కలెక్టర్ అంకిత్‌కుమార్
- సమగ్ర కుటుంబ సర్వే పరిశీలన

నవతెలంగాణ-బాల్కొండ

కుటుంబ వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని ఎన్యుమరేటర్లకు అదనపు కలెక్టర్ అంకిత్‌కుమార్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని కిసాన్ నగర్ గ్రామంలో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను అదనపు కలెక్టర్ అంకిత్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిసాన్ నగర్ గ్రామంలో ప్రైమరీ స్కూల్, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అద్ప శ్రీధర్, ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీఓ గంగా మోహన్, ఏఎస్‌ఓ ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శులు రజనీకాంత్‌రెడ్డి, రేణుకా దేవి తదితరులున్నారు.

ముప్కాల్ : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమంను అదనపు కలెక్టర్ అంకిత్ పరి శీలించారు. ఆయన వెంట మండల ప్రత్యేక అధి కారి స్రవంతి ఉన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ సర్వే పనులు జాప్య ం లేకుండా జాగ్రత్తలు వహించాలని మండల, గ్రామ స్థాయి అధికారులకు సూచించారు. మం డల కేంద్రంతో పాటు మండలంలోని నల్లూర్, కొత్తపల్లి గ్రామాల్లో పర్యటించి సర్వే పనులను పరిశీలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీకాంత్, ఎంపీవో గౌస్ మొహినోద్దిన్, మండల విద్యాధికారి జక్కుల రవి, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను మంగళవారం మండల కేంద్రంతోపాటు ఉప్లూర్ గ్రామంలో ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్, తహసిల్దార్ ఆంజనేయులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు సర్వే నిర్వహిస్తున్న తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సర్వే సందర్భంగా ఎలాంటి పొరపాట్లకు తావివ్వొద్దని సూచించారు. కుటుంబ సభ్యుల వివరాలను ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం నమోదు చేయాలన్నారు. కుటుంబ యజమానులు కూడా సర్వే సిబ్బందికి సహకరించి, పారదర్శకంగా వివరాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం కుంట గంగాధర్, పంచాయతీ కార్యదర్శి శాంతి కుమార్, సూపర్వైజర్లు, సర్వే సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కాలువలో దూకి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-బాల్కొండ

మద్యానికి బానిసైన ఓ వ్యక్తి కాలువలోకి దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బాల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలి పిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన కుం దారపు గంగాధర్ (70) కొంతకాలంగా మతిస్థిమితం లేక మద్యానికి బానిసై బయటకు వెళ్లి వచ్చేవాడు. రోజు మాది రిగా సోమవారం ఇంటి నుండి మద్యం సేవించి బయటకు వెళ్లాడని, కిసాన్ నగర్ గ్రామంలోని ఎస్సారెస్పీ వరద కాలువలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని పేర్కొన్నారు. మృతుని కొడుకు కుందారపు శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ విట్టల్ తెలిపారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని చౌట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాం శాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి ఆంధ్రయ్య మంగళవారం తెలిపారు. గాంధారి మండలం పేట సంఘం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన 68వ ఎస్‌జిఎఫ్ అండర్-14 ఉమ్మడి జిల్లాల వాలీబాల్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు ఎం.రఘురాం, అమర్ సింగ్‌లు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈనెల 16,17,18 తేదీలలో మెదక్ జిల్లా చేగుంటలో జగనున్న రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలలో విద్యార్థులు పాల్గొంటారని వివరించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా మంచి ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయిలో ఎంపిక కావాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు, విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ నాగేష్‌ను ఎంఈఓ ఆంధ్రయ్య, ఉపాధ్యాయ బృందం సభ్యులు అభినందించారు.

యూనివర్సిటీలో మౌలిక వసతులు కల్పించాలి

- లంబాడి స్టూడెంట్ ఆర్గనైజేషన్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలో అధ్యాపకుల పోస్టులను భర్తీ చేయాలని, అదే విధంగా యూనివర్సిటీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ మంగళవా రం లంబాడి స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో తెలంగా ణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ యాదగిరి రావును కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజే శారు.ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు రాథోడ్ జీవన్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ యూనివర్సిటీలో అధ్యా పకుల పోస్టులను భర్తీ చేయాలని, మౌలిక సమస్యలు పరి ష్కరించి సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు, తెలంగాణ యూనివర్సిటీ కన్వీనర్ హనుమాన్ సింగ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్య పరీక్షలు

నవతెలంగాణ-ముప్కాల్

ప్రతి మంగళవారం కొనసాగుతున్న మండల కేంద్రంలోని అంగడి బజార్ (సంత) వద్ద లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 15 మందికి వైద్య పరీక్షలు చేశారు. ముఖ్యఅతిథిగా ఎస్ఐ రజినీకాంత్ హాజరై మాట్లాడారు. మండలంలోని ప్రజలు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి మంగళవారం సంత రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల నర్సయ్య తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు చాకు లింగం, సంజీవ్ థామస్, కట్ట మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి, కేంద్రమంత్రి, ఎంపీ చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రానికి పోస్ట్ ఆఫీస్ స్వంత భవనం మంజూరు చేసినందుకు బాల్కొండ వీడిసి, కుల సంఘాల ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ, కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య ఎం.సింధియా, ఎంపీ ధర్మపురి అరవింద్ చిత్రపటాలకు మంగళవారం పాలాభిషేకం చేశారు. ఎన్నో దశబ్దాలుగా ఎదురుచూస్తున్నా చిరకాల స్వప్నం నెరవేర్చినందుకు గ్రామస్తులు ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షులు కందారపు రమేష్, సదర్ పెద్దమనిషి సల్ల నర్సయ్య, గ్రామ వీడీసీ సభ్యులు, పెద్దమనుషులు జెట్టి సాయన్న, నానం హన్మాండ్లు, సమూర్త లింబన్న, ఆరెపల్లి నర్సయ్య, సల్లగరిగె రాజన్న, గుండ్రత్తి పోశెట్టి, గాండ్ల హరిష్, అంబటి నవిన్, తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ

నవతెలంగాణ-ఎడపల్లి

బోధన్, నిజామాబాద్ ప్రధాన రహదారి సాటాపూర్ గేట్ సమీపాన డి 46 కాల్వ పక్కనే ఉన్న మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజ్ అవుతూ వృథాగా నీరు పోతుంది. ఆశాఖ అధికారులు, సిబ్బంది చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారు. సిబ్బంది పనితీరు పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారి పక్కనే వాల్‌పై లీకేజీ కావడంతో పలువురు రాకపోకలు సాగించే ప్రజలు దీనిని చూసి ఆశ్చర్య పోతున్నారు. వెంటనే మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.


లీకేజీ అవుతున్న నీరు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
5
బుధవారం | నవంబర్ 13, 2024 | www.navatelangana.com

గాలికుంటు శిబిరాన్ని పరిశీలించిన రాష్ట్ర, జిల్లా పశువైద్యాధికారులు


పశువులకు టీకాలు వేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-గాంధారి

మండలంలోని మాధవ్‌పల్లి గ్రామంలో నిర్వహిస్తున్న గాలికుంటు నివారణ పశువైద్య శిబిరాన్ని రాష్ట్ర పర్యవేక్షణ అధికారి షకీల్, జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక అధికారి డా.సంజీవ్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన గాలికుంటు నివారణ శిబిరంలో 142 గేదెలకు, 42 ఆవులకు గాలికుంటు నివారణ టీకాలు అందజేసినట్టు వివరించారు. అలాగే పశువులలో పాల దిగుబడి పెంచడం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి రవి, పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిద్రపోయిన నిఘానేత్రం

- బాన్సువాడలో ఒకే రోజే వేర్వేరు చోట్ల ఇద్దరి హత్య
- ఘటనలతో ఉలిక్కిపడ్డ ప్రజలు



హత్యకు గురైన వెంకన్న, మహిళ

నవతెలంగాణ-బాన్సువాడ (నసురుల్లాబాద్)

బాన్సువాడ పట్టణంలో దారుణం చోటు చేసుకుంది. ఒకే రోజు వేర్వేరు చోట్ల ఇద్దరు హత్యకు గురైయ్యారు. దీంతో పట్టణ ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. మంగళవారం బాన్సువాడ పట్టణం పక్కనే ఉన్న కల్కి చెరువు వద్ద ఓ గుర్తుతెలియని మహిళలను కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు తీసుకువచ్చి కాళ్లు చేతులు కట్టివేసి అతి దారుణంగా హత్యకు పాల్పడ్డారు. అలాగే సోమవారం రాత్రి బాన్సువాడ సరస్వతి ఆలయ సమీపంలో వాచ్ మెన్‌గా పనిచేస్తున్న సాలెకొండ వెంకన్న (68)ను గుర్తుతెలియని వ్యక్తులు హత్యకు పాల్పడ్డారు. వెంకన్న ఓ వ్యాపారి వద్ద వాచ్‌మెన్‌గా పని చేస్తున్నాడు. సోమవారం రాత్రి హత్య జరిగిన చోట పేకాట ఆడినట్లు అక్కడ పేకాట పత్తలు పడి ఉన్నాయి. దీంతో పాటు రెండు సెల్ ఫోన్లు, ఒకటి చిన్న ఫోను హత్య జరిగిన సంఘటన వద్ద పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆడిన వారే కొండ వెంకన్నను హత్య చేసి ఉంటారని తెలుస్తుంది. సాలె వెంకన్నను హత్య చేయడానికి గల కారణాలు ఏమిటి ఇంకా తెలియ రావాల్సి ఉంది. అలాగే కల్కి చెరువు వద్ద అదే రాత్రి 35 సంవత్సరాల గుర్తు తెలియని ఓ మహిళను కాళ్ల చేతులు కట్టివేసి దారుణంగా హత్య చేశారు. హత్యకు గురైన మహిళ ఎవరు అన్నది తేలితే అంతకులు పోలీసులకు చిక్కే అవకాశాలు ఉన్నాయి. ఒకే రాత్రి రెండు ఘటనలు జరగడం బాన్సువాడతో సామాన్య ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఎల్లారెడ్డి డి.ఎస్.పి శ్రీనివాస్ ఘటన స్థలానికి చేరుకొని హత్యకు తీసిన గల కారణాలను ఆరా తీశారు. సమీపంలోని సిసి పుటేజ్‌లను పరిశీలిస్తున్నారు.

హత్య జరిగిన ప్రాంతంలో సిసి కెమెరాలు లేనట్లుగా తెలుస్తుంది. బాన్సువాడ ప్రాంతంలో సీసీ కెమెరాలు పనిచేయక పట్టణంలో అసాంఘిక కార్యక్రమాలు, హత్యలు, జరుగుతున్నాయి. ఒకవైపు పోలీస్ ఉన్నతాధికారులు సీసీ కెమెరాల ఆవశ్యకతపై అవగాహన సదస్సులు పెడుతూ వివరిస్తున్నప్పటికీ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంలో ఒకవైపు పోలీస్ యంత్రాంగం, మరొకవైపు వ్యాపారులు, ఇంటి యజమానులు పట్టించుకోకపోవడం వల్ల బాన్సువాడ పట్టణంలో దొంగతనాలు, హత్యలు, అసాంఘీక కార్యక్రమాలు చోటుచేసుకుంటున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి బాన్సువాడ పోలీస్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో, రహదారుల కూడలి వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. హత్య చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్


అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ విక్టర్

నవతెలంగాణ-దోమకొండ

ధాన్యం కొనుగోలు పక్రియను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు లింగుపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ధాన్యం మ్యాచర్ వచ్చిన వాటిని త్వరగా తూకం వేసి ట్యాబులో ఆన్లైన్‌లో నమోదు చేసి ట్రాక్‌షీట్‌ను అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంజయ్‌రావు, సీఈఓ బాల్‌రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పద్మాజివాడి ఎక్స్‌రోడ్డులో కార్గో సెంటర్ ప్రారంభం


కార్గో సెంటర్‌ను ప్రారంభిస్తున్న మేనేజర్ పాల్

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని పద్మాజివాడి గ్రామంలో ఆర్టీసీ కార్గో సేవలను కార్గో మేనేజర్ పాల్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వినియోగదారులకు మరింత వేగంగా భద్రంగా సరుకులు రవాణా చేయడానికి కార్గో విభాగం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గృహ అవసరాలు, వ్యాపార అభివృద్ధికి ప్రజలు కార్గో సేవలను వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ప్రజలు ఏవైనా వస్తువులను ఇతర ప్రాంతాలకు చేర వేసుకోవడానికి అందుబాటులో ఉన్న కార్గో సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్గో సెంటర్ నిర్వాహకులు రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండలంలోని తాండూర్, అక్కంపల్లి గ్రామంలో గల మల్లన్న ఆలయంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించినట్టు సంగయ్య తెలిపారు. మల్లన్న నాలుగో వార్షికోత్సవం సందర్భంగా ఈ ప్రత్యేక పూజలు నిర్వహించినట్టు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో రెండు గ్రామాల కురుమ సోదరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి డిసెంబర్ 9 వరకు ప్రజా విజయోత్సవాలు

- జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మికాంతారావు

నవతెలంగాణ-మద్నూర్

ఈ నెల 14 నుంచి వచ్చే డిసెంబర్ 9 నాటికి రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్రంలో చేపడుతున్న ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి గురించి రాష్ట్రమంతటా ఈ నెల 14 నుంచి డిసెంబర్ 9 వరకు విజయోత్సవ కార్యక్రమాలు ప్రతి నియోజకవర్గంలో చేపట్టనున్నట్టు జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మికాంతారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జుక్కల్ నియోజకవర్గంలో ప్రజా విజయోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు పెట్ సంఘం విద్యార్థి



నవతెలంగాణ-గాంధారి

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెట్ సంఘం విద్యార్థి బస్సి అర్జున్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమారాస్వామి మంగళవారం తెలిపారు. అక్టోబర్ 29న కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇందిరా గాంధీ స్టేడియంలో నిర్వహించిన ఉమ్మడి కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల ఎంపిక పోటీలో పాల్గొన్న ఆయన అండర్ 14 విభాగంలో జిల్లాలో మొదటి స్థానం, లాంగ్ జంప్‌లో ద్వితీయ బహుమతి సాధించారు. త్వరలో ఖమ్మంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు ప్రాతినిధ్యం వహించనున్నట్టు వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రాథోడ్ తెలిపారు. అర్జున్‌కూ పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందించారు.

ఉపాధ్యాయులపై సర్వే ఒత్తిడి తగ్గించాలి

- టీపీటీఎఫ్ కామారెడ్డి జిల్లా శాఖ

నవతెలంగాణ-కామారెడ్డి


ప్రాథమిక పాఠశాలలను ఒంటి గంట వరకు నిర్వహించి ఆ తర్వాత సర్వేకు వెళ్లాలని ప్రభుత్వం ఆదేశించిందని గ్రామీణ ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో అది అమలు కావడం లేదని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు సిహెచ్ అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ లింగం మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రతిరోజు 10 సెలవు దినాల్లో 20 కుటుంబాల సర్వే పూర్తి చేయాలని చెబుతున్నారని ఒక్కో కుటుంబానికి 75 ప్రశ్నలు ఉండడంతో 45 నిమిషాల సమయం పడుతుందని పేర్కొన్నారు. కిందిస్థాయి అధికారులు ఉపాధ్యాయులపై క్రమశిక్షణ చర్యలు షోకాజ్ నోటీస్‌లంటూ బెదిరిస్తున్నారని తెలిపారు. ఈ రకమైన బెదిరింపుల వలన సర్వే సక్రమంగా జరిగే అవకాశం లేదని, సర్వే చేయవలసిన కుటుంబాల సంఖ్యను ఒక్కో ఎన్యూమరేటర్లకు 100 మాత్రమే కేటాయించి ఎన్యూమరేటర్ల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ ఈ విషయంలో ప్రత్యేక చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.

వడ్డెర వృత్తిపై వీడియో రిలీజ్

నవతెలంగాణ-కామారెడ్డి

వడ్డెర వృత్తికి సంబంధించిన విషయాలతో మండలానికి చెందిన ఇద్దరు యువకులు తీసిన వీడియోను వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తారి మారన్న కామారెడ్డి ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో మంగళవారం రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వడ్డెర ప్రజలకు సంబంధించిన వీడియోను మాచారెడ్డి మండలంలోని లక్ష్మీ రావులపల్లి గ్రామానికి చెందిన కృష్ణ, హరి అనే ఇద్దరు యువకులు ఈ వీడియో తీయడం అభినందనీయమన్నారు. ఇటువంటివారు సమాజంలో ఆయా వృత్తులకు సంబంధించిన విషయాలకు సంబంధించిన వీడియోలను జనాల్లోకి తీసుకురావాలని, ఇందులో ప్రజలకు మేలుకొలుపు గురించి వివరంగా క్యాసెట్ల ద్వారా చూపించడం చాలా సంతోషమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా వడ్డెర సంఘం నాయకులు, లంబాడ హక్కుల పోరాట సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నునావత్ గణేష్ నాయక్, ఐకెపి రాష్ట్ర అధ్యక్షులు పఠాన్ గౌస్ ఖాన్, గాయకుల సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మాలోత్ శివరాం నాయక్, అంకం కిషోర్, వడ్డె దశరథ్, ఇత్తడి రాజు తదితరులు పాల్గొన్నారు.

నత్తనడకన ధాన్యం కొనుగోళ్లు


పొతంగల్ మండల కేంద్రంలో ధాన్యం కుప్పలు

నవతెలంగాణ-పొతంగల్

మండలంలోని పలు గ్రామాల్లో ఈ సారి కొనుగోలు కేంద్రాలు అసలే ఆలస్యంగా ప్రారంభమయ్యాయి. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇటీవలే సహకార సంఘాల ఆధ్వర్యంలో తూకం ప్రారంభించారు. కానీ.. కొనుగోళ్లు మాత్రం నామమాత్రంగానే కొనసాగుతున్నాయి. దీంతో రైతుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. కొనుగోళ్ల ఆలస్యంపై సహకార సంఘం అధికారులను అడిగితే.. ఒకరేమో గన్నీ బ్యాగుల కొరత అని, మరొకరు హమాలీల కొరత అని పొంతనలేని సమాధానాలు చెబుతున్నారని రైతులు అంటున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువవడంతో కొనుగోళ్లు సక్రమంగా జరగడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా కొనుగోళ్లను వేగవంతం చేయాలని రైతులు కోరుతున్నారు.

ఎలాంటి అపోహలకు తావివ్వొద్దు

- మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియా చంద్రశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-విలేకరుల బృందం

కామారెడ్డి : ప్రతి కుటుంబం ఈ సర్వేలో ఎలాంటి అపోహలకు, అనుమానాలకు తావివ్వకుండా స్వచ్ఛందంగా వివరాలు తెలపాలని కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కామారెడ్డి మున్సిపల్‌లోని 19, 20వ వార్డుల్లో జరుగుతున్న కుటుంబ సర్వేను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వే ఆధారంగా అర్హులకు సంక్షేమ పథకాలు అందుతాయని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ సూచన మేరకు ఈ సర్వేలను తాను పరిశీలిస్తున్నానని, సమగ్ర కుటుంబ సర్వేపై ప్రజలు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని, ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరూ సర్వేకు సహకరించి మీ ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్లకు వివరాలు చెప్పాలని కోరారు. ఈ సర్వే ఆధారంగానే భవిష్యత్‌లో అర్హులకు పథకాలు అందుతాయన్నారు. ప్రణాళి కబద్ధంగా ఇంటింటి సర్వేను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ వేణు, వార్డు కౌన్సిలర్లు, తయబసుల్తానా సలీం, రవీందర్ గౌడ్, లడ్డు మొయినుద్దీన్, సర్వే సూపర్వైజర్లు ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

కుటుంబ సర్వేను పరిశీలించిన ఎంపీడీవో..

తాడ్వాయి : మండలంలో కొనసాగుతున్న ఇంటింటి సర్వేలో పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ అన్నారు.


తాడ్వాయి : సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీవో

మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సర్వే తీరును ఆయన పరిశీలించారు. ఏమైనా సమస్యలుంటే పూర్తిగా తెలుసుకొని నమోదు చేయాలన్నారు. ఈ సర్వేలో ఏపీఎం మనోహర్, పంచాయతీ కార్యదర్శి బాలు, గంగారాం, సీఏ సత్యం తదితరులున్నారు.

నాగిరెడ్డిపేట్‌లో 30శాతం సర్వే పూర్తి..

నాగిరెడ్డిపేట్ : నాగిరెడ్డిపేట్ మండలంలో కొనసాగుతున్న సమగ్ర సర్వేను మంగళవారం నాటికి 30శాతం పూర్తయినట్లు ఎంపీడీవో ప్రభాకర్ చారి తెలిపారు. ప్రతి గ్రామంలో సర్వే పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

కొనసాగుతున్న సమగ్ర సర్వే..

మద్నూర్ : మద్నూర్, డోంగ్లి ఇరు మండలాల పరిధిలోని రూశేగావ్, సుల్తాన్ పేట్, మారేపల్లి, లక్ష్మాపూర్ గ్రామాల్లో సమగ్ర ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టారు. ప్రభుత్వ ఆదేశాల అనుసారంగా ఆయా గ్రామాల గ్రామ కార్యదర్శులు, ఇతర సిబ్బంది కలిసి సమగ్ర సర్వే నిర్వహిస్తున్నారు. 56 వివరాలతో మొత్తం 74 రకాలుగా ప్రతి ఇంటి కుటుంబ వివరాలు అధికారులు సేకరిస్తున్నారు.

ప్రభుత్వ సర్వేకు వివరాలు అందజేయాలి..

దోమకొండ : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వే కార్యక్రమాన్ని దోమకొండలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత రెడ్డి, మాజీ జడ్పీటీసీ తీర్మాల్ గౌడ్, అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ప్రభుత్వం చేపట్టిన సర్వేకు ప్రతి ఒక్కరూ తమ వివరాలు అందజేసి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మధు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్‌రెడ్డి, బుర్రి లింగం, నాగారపు లింగం, ప్రసాద్, రమేష్, పంచాయతీ అధికారి యాదగిరి, సిబ్బంది సంతోష్ తదితరులున్నారు.

ధాన్యం కొనుగోళ్లు.. సమగ్ర సర్వే పరిశీలన..

మద్నూర్ : నూతనంగా ఏర్పడిన డోంగ్లి మండల పరిధిలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను, అలాగే ఆ మండలంలో కొనసాగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు చేపట్టాలని మహిళా సంఘం ఆధ్వర్యంలో జరిగే కొనుగోలు కేంద్రం దారులకు డోంగ్లి పిఎసిఎస్ ఆధ్వర్యంలో జరిగే కొనుగోలు కేంద్రం అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. మండలంలోని కుర్లా గ్రామంలో ఇంటింటా సమగ్ర సర్వేను పరిశీలించారు. డోంగ్లి మండల తహసీల్దార్ రేణుక చౌహాన్, మద్నూర్ ఉమ్మడి మండల ఎంపీడీవో రాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు చేప పిల్లలు పంపిణీ



నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మత్స్యకారుల సంఘం సభ్యులు అన్నారు. మంగళవారం కాటేపల్లి, పెద్దకొడప్‌గల్ గ్రామాలలోని చెరువులో చేపపిల్లలు విడుదల చేశారు. కార్యక్రమంలో మత్స్యకార సంఘం సభ్యులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మహిళ శవం లభ్యం



నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డిలోని పెద్ద చెరువులో గుర్తు తెలియని మహిళా శవం లభ్యమైనట్టు ఎస్సై రాజు తెలిపారు. ఆయన వివరాల ప్రకారం మృతురాలు (30) మెడలో నల్లపూసల దండ, చేతికి ఇంగ్లీష్‌లో రాజు అని, మూడు స్టార్ గుర్తులతో కూడిన పచ్చబొట్టు ఉంది. ఈమెను ఎవరైనా గుర్తించినట్టయితే 8712686148, 8712686150 నెంబర్‌లకు తెలియజేయాలని ఎస్ఐ సూచించారు.

ఎల్లారెడ్డిలో ఐటీ కారిడార్

- యువతకు ఉపాధి కల్పిస్తాం
- 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటు
- ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-లింగంపేట్

ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఐటీ కారిడార్ ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతీ యువతులకు ఉపాధి కల్పిస్తామని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు మార్చ్ పాస్టర్ నిర్వహించి ఆయనకు స్వాగతం పలికారు. బ్యాండ్ మేళాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో ఆయన విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా విద్యా వ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టిపోయింది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను మెరుగుపరచడానికి డ్రాప్ అవుట్ లేకుండా కృషి చేస్తున్నట్టు తెలిపారు.

చదువుల్లో ప్రపంచ దేశాలతో పోటీపడేందుకు తెలంగాణ ప్రభుత్వం కంకణం కట్టుకుందని అందుకుగాను ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని మోతే గ్రామ సమీపంలో 25 ఎకరాల్లో 100 కోట్ల రూపాయల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటు చేస్తున్నామన్నారు ఈ పాఠశాల ఏర్పాటు వలన అన్ని వర్గాల ప్రజలకు ఉన్నత విద్య అందుతుందన్నారు.

బాలాగౌడ్‌ను పూర్తిగా తీసుకొని రాజకీయాల్లోకి వచ్చా..

మాజీ పార్లమెంట్ సభ్యులు మాజీ మంత్రి బిసి నేత కీర్తిశేషులు తాడూరి బాలగోడును స్ఫూర్తిగా ఆదర్శంగా తీసుకొని రాజకీయంలోకి వచ్చునట్టు గుర్తుచేశారు. తాడ్వాయి మండలంలోని ఎర్రపాడు పాఠశాలలో చదువుకునే రోజుల్లో క్రీడా పోటీల ఉత్సవాలకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన తాడూరి బాలా గౌడ్ వచ్చారని, ఆయన స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చి ఎమ్మెల్యేగా గెలిచినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట్ రాములు, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి, వైస్ చైర్మన్ జొన్నల రాజు, తాజా మాజీ జెడ్పిటిసి ఏలేటి శ్రీలత సంతోష రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర నారా గౌడ్, ఎమ్మార్వో నరేందర్, ఎంపీడీవో నరేష్, మాజీ ఎంపీపీ మోహిద్, రాష్ట్ర మైనార్టీ నాయకుడు రఫేకోద్దీన్ ఫాతియోద్దీన్, ఎల్లారెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ కుడుముల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.